## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పాలనలో ఈ రోజు వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. లిస్ట్ అడిగితే గంటలో పంపించాను.. అయినా ఆదుకోలేదు.. స్పందించలేదు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బడ్జెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు. ఎన్నికలు అయిపోయాక మాట్లాడుతూ.. ఒక సంవత్సరం కడుపు కట్టుకుంటే రూ. 49 వేల కోట్ల రుణాలు మాఫీ చేసేస్తా అన్నవ్. మరి ఎందుకు కోతలు పెడుతున్నావ్.. కేబినెట్ మీటింగ్ అయ్యాక నీవే ప్రెస్ మీట్ పెట్టి రూ. 31వేల కోట్లు 41 లక్షల మంది రైతులకు మాఫీ చేస్తా అన్నవ్. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 లక్షల కోట్లు పెట్టావ్.. చేసిందేమో కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల ముందు దేవుడి మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు లోగా రుణమాఫీ పూర్తి చేస్తా అంటివి. ఇవాళ రేషన్ కార్డు నిబంధన పెట్టి.. తల్లికి, పిల్లల మధ్య గొడవ పెడితివి. కుటుంబ బందాల మధ్య చిచ్చు పెట్టినవ్. నీ దరిద్రపు గొట్టు రాజకీయం వల్ల మీ పాలనలో కుటుంబ బంధాలన్నీ కూడా చెడిపోతున్నాయి. కేసీఆర్ పాలనలో తల్లులను పిల్లలు సరిగా చూడడం లేదని 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలు చేసి కుటుంబ బంధాలను బలోపేతం చేశారు. కానీ నీవు కోతలు పెట్టడానికి రుణమాఫీ డబ్బు తగ్గించడానికి కుటుంబాల మధ్య చిచ్చు పెట్టన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని, రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది. కాగా, వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని... నేడు అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది. విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

## అమెరికాలో రాహుల్‌గాంధీకి ఆత్మీయ స్వాగతం

ఢిల్లీ: మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలోని డల్లాస్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం లభించింది. అక్కడ ఆయనకు భారతీయ ప్రవాసులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐవోసీ) సభ్యులు ఆయనకు ప్రేమపూర్వక స్వాగతం పలికారు. ఈ ఫొటోలను షేర్ చేసిన రాహుల్.. డల్లాస్‌లో తనకు ఆత్మీయ స్వాగతం లభించినందుకు సంతోషిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పర్యటన సందర్భంగా రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్ దృష్టితో కూడిన సంభాషణల్లో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించడం ఇదే తొలిసారి. నేడు డల్లాస్‌లో ఉండనున్న రాహుల్ (సోమవారం), (మంగళవారం) వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారు. అంతకుముందు రాహుల్ పర్యటనపై ఐవోసీ చీఫ్ శామ్ పిత్రోడా మాట్లాడుతూ.. ఎన్‌ఆర్‌ఐలు, సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మీడియా, రాజకీయ నాయకులతో సహా భారతీయ ప్రవాసులు రాహుల్‌కు స్వాగతం పలికేందుకు ఆసక్తిగా ఉన్నారని, చర్చల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

## యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేసిన నకిలీ వైద్యుడు.. బీహార్ లో బాలుడి మృతి

ఢిల్లీ : బీహార్ లో నకిలీ వైద్యుడు ఒకరు యూట్యూబ్ లో చూసి ఆపరేషన్ చేశాడు.. పద్నాలుగేళ్ల బాలుడిపై ఆయన చేసిన ప్రయోగం వికటించింది. బాలుడి ఆరోగ్యం విషమించడంతో అంబులెన్స్ లో వేరే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడు. మార్గమధ్యలోనే బాలుడు చనిపోవడంతో నకిలీ వైద్యుడు పారిపోగా.. మృతదేహంతో తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. బీహార్ లోని సారణ్ జిల్లాలో చోటుచేసుకుందీ దారుణం.. జిల్లా కేంద్రానికి చెందిన 15 ఏళ్ల బాలుడు కృష్ణ కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. పదే పదే వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు కుమార్ ను గణపతి హాస్పిటల్ కు తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేర్పించిన కాసేపటికే కుమార్ వాంతులు తగ్గిపోయాయి. అయితే, అక్కడి వైద్యుడు అజిత్ కుమార్ పురి మాత్రం ఆపరేషన్ చేయాలని చెప్పాడు. వాంతులు తగ్గిపోయాయి కదా అని అడిగినందుకు తమపై కేకలు వేశాడని, డాక్టర్ నేనా, మీరా అని ఆగ్రహం వ్యక్తం చేశాడని కృష్ణ కుమార్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. ఆపై తమ అనుమతి తీసుకోకుండానే యూట్యూబ్ లో చూస్తూ ఆపరేషన్ మొదలు పెట్టాడని వివరించారు. ఆ తర్వాత కృష్ణ కుమార్ పరిస్థితి విషమంగా మారడంతో అంబులెన్స్ లో పాట్నాలోని పెద్దాసుపత్రికి తరలించే ప్రయత్నం చేశాడన్నారు. కొంతదూరం వెళ్లాక కృష్ణకుమార్ చనిపోవడంతో అంబులెన్స్ ను వెనక్కి తిప్పారని చెప్పారు. తిరిగి ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి మృతదేహాన్ని మెట్లపై వదిలేసి డాక్టర్ అజిత్ కుమార్ పురి పారిపోయాడన్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహానికి గురైన బాధితుడి తల్లిదండ్రులు, వారి బంధువులతో కలిసి ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరిగేంత వరకూ మృతదేహానికి అంత్యక్రియలు చేయబోమని తేల్చిచెప్పారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు డాక్టర్ అజిత్ కుమార్ పురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## కొంప ముంచుతున్న కొల్లేరు.. జల దిగ్బంధంలో లంక గ్రామాలు

మొదటి పేజి తరువాయి

ఇంకోవైపు రామిలేరు%ౌ%ఇలా అన్ని వాగుల నుంచి వచ్చిన వరద కొల్లేరును చుట్టుముట్టింది. దీంతో కొల్లేరు జల దిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతికి కొల్లేరు గ్రామాలకు వెళ్లే రహదారులు నీట మునగడంతో%ౌ% రాకపోకలు బంద్ అయ్యాయి. ఏలూరు %-% కైకలూరు మెయిన్ రోడ్డును అధికారులు పూర్తిగా మూసివేశారు. భారీ వాహనాలను మాదేపల్లి , కైకలూరు దగ్గర నిలిపివేశారు. చిన ఎడ్లగాడి దగ్గర వరద ఉధృతి తీవ్రంగా ఉంది. ఇక పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు దగ్గర ఉప్పుటేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొల్లేరు నుంచి ఉప్పుటేరులోకి భారీగా వరద వస్తుండడంతో%ౌ%ఆకివీడు, చినకాపవరం, దుంపగడప, సిద్ధాపురం, చినిమిల్లిపాడు గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. 140 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.పెదపాడు మండలంలో పలు గ్రామాలకు రామిలేరు వరద ఉధృతంగా వస్తోంది. గోగుంట, రాళ్లపల్లి వారిపాలెం గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆయా గ్రామాల్లో నడుం లోతు నీటిలో వరద నీరు ప్రవహిస్తోంది. కొల్లేరు, ఉప్పుటేరులో పూడికలు తీయడంలో గత సర్కార్ నిర్లక్ష్యం వహించడంతోనే ఇవాళ ఈ పరిస్థితి వచ్చిందన్నారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. వరద బాధితులకు సాయం అందిస్తున్నామన్నారు.ఆక్రమణలు తొలగిస్తే.. కొల్లేరు వరద నుంచి తమకు విముక్తి కలుగుతుందంటున్నారు లంక గ్రామాల వాసులు. మరోవైపు గుడివాక లంకలో గంగమ్మ తల్లికి మత్స్యకార మహిళలు పూజలు చేశారు. కొల్లేరు ఉధృతి తగ్గించి తమను కాపాడాలని మొక్కుకున్నారు. తమకు సహాయం అందించాలని ప్రభుత్వానికి కొల్లేరు వరద బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ఉప్పుటేరు గట్లు బలహీనంగా ఉన్న చోట వరద నీరు రాకుండా ఇసుక బస్తాలు వేస్తున్నారు.

## ప్యాలస్ లో రిలాక్స్ అవుతూ ప్రభుత్వంపై విమర్శలా?

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు కష్టపడుతుండగా.. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి మాత్రం తన ప్యాలస్ లో సేద తీరుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. సహాయక కార్యక్రమాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న నాయకుడిపై విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని నిలదీశారు. బురద రాజకీయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ గా మారారని లోకేశ్ విమర్శించారు. ఇలాంటి రాజకీ యాలు చేస్తూ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా అందుకునే హుందాతనం మీకుందా జగన్ అని సూటిగా ప్రశ్నించారు. పాస్ పోర్ట్ సమస్య లేకుంటే జగన్ ఎప్పుడో లండన్ ఎగిరిపోయే వారని అన్నారు. విపత్తులతో ఇబ్బందిపడుతున్న జనాలకు ఏనాడైనా సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ పంచిన చరిత్ర ఉందా అని జగన్ ను లోకేశ్ నిలదీశారు. జగన్ సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందేనన్నారు. అప్పట్లో బుడమేరు ఆధునికీకరణకు చంద్రబాబు రూ.464 కోట్లు కేటాయించారని, పనులు కూడా ప్రారంభించారని లోకేశ్ గుర్తుచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆ పనులను నిలిపివేశారని, ప్రస్తుత వరదలకు కారణమయ్యారని మండిపడ్డారు. ఆధునికీకరణ, మరమ్మతు పనులను జగన్ ఆపేయగా.. ఆయన పార్టీ నేతలు దాదాపు 600 ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పారు. బుడ మేరుకు 2022 లోనే గండి పడినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్వహణ గాలికి వదిలేశారని ఆరోపించారు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని చెప్పారు. బుడమేరు పొంగడానికి కారణం జగనేనని, ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని ఆరోపించారు. జగన్ పాలనా వైఫల్యాలు నేడు జనాలను కష్టాల్లోకి నెట్టాయని వివరించారు. సమస్యలన్నీ అధిగమిస్తామని, వరద బాధితులు అందరికీ సాయం అందించే వరకూ టీడీపీ ప్రభుత్వ యంత్రాంగం విశ్రమించబోదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# మోడీని పెద్ద సాయమే కోరనున్న బాబు

మొదటి పేజి తరువాయి



అక్కడ ప్రతీ ఇంటికీ ప్రతీ మనిషికీ కూడా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. మొత్తం మీద ఏపీలో ప్రళయాన్ని తలపించేలా వచ్చి పడిన భారీ వానలు అతి పెద్ద దెబ్బ కొట్టాయని చెపాల్సి ఉంటుంది. ఉగ్ర తుఫాను.. వందల ప్రాణాలు బలి.. వేల కోట్ల నష్టం వానలు వరదల తరువాత ఏపీ పరిస్థితి ఏంటి ఈ నష్టం ఎంత అంటే ప్రభుత్వం ప్రాథమికంగా రూపొందించిన నివేద చూస్తే భారీగానే ఉంది. ఏపీకి దాదాపుగా ఏడు వేల కోట్ల రూపాయల దాకా నష్టం వచ్చింది అని తెలుస్తోంది. ఈ ప్రకృతి విపత్తు ఏపీని సర్వ నాశనం చేయడమే కాకుండా ఏకంగా 6, 800 కోట్ల రూపాయల దాకా ఆర్థిక నష్టం కలిగించింది అని ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో ప్రాణ నష్టం కూడా పెద్ద ఎత్తున జరిగింది. ఏకంగా 32 మంది మరణించినట్లు ప్రభుత్వ వర్గాల వివరాలు తెలియచేస్తున్నారు. ఇక సాధారణ ప్రజానీకం అయితే ఇళ్ళను పూర్తిగా పోగొట్టుకున్నారు. పంటల నష్టం చూస్తే కడుపు చెరువు అవుతుంది. మొత్తం ఏపీలో లక్షా 69 వేల ఎకరాలలో సాధారణ పంటలను ఈ వాయుగుండం తో వచ్చిపడిన వానలు దెబ్బతీశాయి. అదే విధంగా మరో 18 వేల ఎకరాలలో ఉద్యాన వన పంటలకూ నష్టం ఏర్పడింది. ఈ మొత్తంలో రెండు లక్షల 34 వేలకు పైగా రైతులు చేతికి అందాల్సిన పంటను కోల్పోయి దెబ్బ తిన్నారు. అదే విధంగా చూస్తే ఒక్కో శాఖలో వేల కోట్ల నష్టం సంభవించింది. రోడ్లు భవనాల శాఖకు 2,164.5 కఒట్ల రూపాయలు, జలవనరుల శాఖకు సంబంధించి రూ.1,568.6 కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూ శాఖకు రూ.750 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.301 కోట్లు, పంచాయతీరోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటి సరఫరాకు 75.5 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ.39.9 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖలో రెండు వేల కోట్ల రూపాయల మేర నష్టం జరిగినట్లు ప్రభుత్వం రూపొనించిన ప్రాథమిక నివేదిక వెల్లడిస్తోంది. దీనినే కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంటే ఏడు వేల కోట్ల రూపాయల దాకా భారీ నష్టం ఏపీకి జరిగింది. మరి కేంద్రం ఈ మొత్తం అందించి ఆదుకుంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# ముఖ్యమంత్రుల కంటిపై కునుకు కరువు!

మొదటి పేజి తరువాయి



భావించిన సమ యంలో అకస్మాత్తుగా మరోసారి అటు తెలంగాణలోనూ.. ఇటుఏపీలోనూ కూడా.. వర్షాలు కురుస్తున్నాయి. అది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే పడుతుండడం గమనార్హం. దీంతో ముఖ్యమంత్రులు.. మరోసారి కంటిపై కునుకు లేకుండా పనిచేస్తున్నారు. విజయవాడలో కుండపోత.. విజయవాడలో ఇప్పటికే వరదలతో పలు శివారు కాలనీలు నీట మునిగాయి. దీంతో లక్షల మంది జలది గ్బంధం అయ్యారు. గత ఆదివారం కుండపోత వర్షంతో ఎదురైన బుడమేరు వరద తీవ్రత వారం రోజుల పాటు.. ఇక్కడ ప్రజలకు నానా తిప్పలు చూపించింది. ఇక, శనివారం బుడమేర గండ్లకు పూడ్చి వేతలు చేపట్టారు. దీంతో ఒకింత ఊపిరి పీల్చుకోవచ్చని అనుకున్నా.. ఆ వెంటనే భారీ వర్షాలు కుమ్మేస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ముంపు పెరిగిపోయింది. దీంతో సీఎం చంద్రబాబు విజయవాడలో శనివారం రాత్రి ప్రెస్ మీట్ పెట్టారు. అనంతరం.. మరోసారి వరద పెరుగు తోందన్న సమాచరంతో అక్కడకు వెళ్లే ప్రయత్నం చేశారు. కానీ, అధికారులు వద్దనడంతో ఆగిపోయి.. అక్కడికక్కడే మరోసారి డ్రోన్ విజువల్స్‌ను పరిశీలించారు. ఖమ్మంలో మరింత దారుణం.. తెలంగాణలోని ఖమ్మంలో మరోసారి దారుణం చోటు చేసుకుంది.. వరదలు తగ్గి.. ప్రజలు అంతో ఇంతో ఊపరి పీల్చుకుంటున్న సమయంలో మరోసారి ఆకస్మిక వర్షాలు.. ముంచెత్తాయి. శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో మళ్లీ వరద ప్రభావం పెరిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచే ఇక్కడి సమస్యను సమీక్షించారు. ఆ వెంటనే డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లాకే చెందిన భట్టి విక్రమార్కను రంగంలోకి దింపారు. భట్టి సహా మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన ఖమ్మానికి పయనమ య్యారు. మున్నేరు వాగు మరోసారి పొంగే ప్రమాదం ఉందని భావించిన మంత్రులు అధికారులను సైతం నిద్ర లేపారు. మొత్తంగా.. అటుఏపీ, ఇటు తెలంగాణలో ముఖ్యమంత్రులకు గత వారం రోజులుగా నిద్రలే కపోవడం గమనార్హం.

## హైడ్రా రానక్కర్లేదు.. ఆ షెడ్‌ను మేమే తొలగిస్తాం

మొదటి పేజి తరువాయి



హైడ్రా నోటీసులు నిజమేనని తెలిపారు. జయభేరి ఎక్కడా, ఎప్పుడూ ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతోనే హైడ్రా అధికారులు తమ సైట్‌కు వచ్చి పరిశీలించారని తెలిపారు. తమ రేకుల షెడ్డు బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేర ముందుకు వచ్చినట్టు గుర్తించారని పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని రంగలాల్‌కుంట చెరువు బఫర్ జోన్‌లోకి ఈ షెడ్ వస్తుందని చెప్పారు. ఆ షెడ్‌ను తామే తొలగించేస్తామని, హైడ్రా రానక్కర్లేదని వివరణ ఇచ్చారు. నిజానికి ఈ షెడ్ తొలగించేందుకు జయభేరికి హైడ్రా 15 రోజుల సమయం ఇచ్చింది. లేదంటే తామే తొలగిస్తామని హెచ్చరించింది. దీంతో స్పందించిన మురళీమోహన్ ఈ వ్యాఖ్యలు చేశారు. హైడ్రా రానక్కర్లేదని మంగళవారం సాయంత్రం లోపు తాత్కాలిక షెడ్‌ను తొలగిస్తామన్నారు. తాను 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నానని, ఏనాడూ అక్రమాలకు పాల్పడలేదని చెప్పారు.

# వారికి గుడ్ న్యూస్.. ఆ ఇళ్లను కూల్చబోం..

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు, చెరువులు, ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులపై హైడ్రా చర్యలు తీసుకుంటోంది.. అటు బౌరంపేట.. ఇటు బోరబండ.. కబ్జాలు, అక్రమ కట్టడాలు.. అడ్డదారిలో అనుమతులు తీసుకొచ్చి కట్టిన బిల్డింగులన్నింటిని హైడ్రా కూల్చివేస్తోంది.. ఆదివారం ఉదయం నుంచి బోరబండ సున్నం చెరువు దగ్గర కూల్చివేతలు జరుగుతున్నాయి. తమ భవనాలను కూల్చొద్దంటూ కొందరు బాధితులు అక్కడికి వచ్చి నిరసన తెలిపారు. దీంతో అక్కడి నుంచి వారిని పోలీసులు తరలించారు. కాని అక్కడ ఉన్న చిన్న గుడిసెలు, షటర్లు కూడా హైడ్రా కూలగొట్టడంతో అక్కడ నివసించే వారు ఒక్కసారిగా వచ్చి పెట్రోల్ పోసుకుని నిరసన తెలిపారు. బోరబండ సున్నం చెరువు ఎఫ్‌టియల్ పరిధిలో కట్టిన బిల్డింగులను కూల్చేస్తోంది హైడ్రా. సున్నం చెరువు విస్తీర్ణం 26 ఎకరాలు అందులో.. దాదాపు ఐదు ఎకరాల్లో కబ్జా జరిగిన బిల్డింగ్స్‌తోపాటు.. షెడ్లు, బౌండరీ గోడలు కూల్చేస్తున్నారు. పదుల సంఖ్యలో నిర్మించిన షెడ్లను జేసీబీల సాయంతో తొలగిస్తున్నారు. అయితే కొందరు యజమానులు హైడ్రా కూల్చివేత ప్రదేశాలకు చేరుకుని తమ బిల్డింగులు కూల్చవద్దని వేడుకున్నారు. తమ దగ్గర అన్నిరకాల డాక్యుమెంట్లు ఉన్నాయంటూ.. ఎఫ్‌టియల్ పరిధిలో ఉన్నా.. రీసర్వే కోసం హైకోర్టులో కేసు నడుస్తోందని.. ఈలోపే కూల్చేయడం దారుణమంటూ పేర్కొంటున్నారు. తమకు చెప్పకుండా కూల్చేస్తున్నారంటూ.. పెట్రోల్ పోసుకొని ఐదుగురు ఆత్మహత్యాయత్నం చేశారు. అధికారులు వారిని అడ్డుకున్నారు. ఇదిలాఉంటే.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని కత్వా చెరువులో అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నారు హైడ్రా అధికారులు. ఎఫ్‌టియల్ , బఫర్ జోన్లలో భారీగా విల్లాల నిర్మాణం చేపట్టారు. లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్‌కు చెందిన విల్లాలపై హైడ్రా పంజా విసిరింది. సర్వేనెంబర్ 170/3,4,5లో 140 ఎకరాల్లో కత్వా చెరువు ఉంది. ఇక్కడ 23 విల్లాలను కూల్చేస్తున్నారు. మూడు విల్లాలు బఫర్ జోన్లో ఉండగా.. మిగిలినవి బఫర్ జోన్లో ఉన్నట్లు గుర్తించారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన..

హైడ్రా కూల్చివేతలపై ఆందోళనలు, నిరసనల మధ్య హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ప్రజలు నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని ప్రకటించారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని.. కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామంటూ రంగనాథ్ ప్రకటించారు. ఇప్పటికే నిర్మించి నివాసముంటున్న ఇళ్లను కూల్చివేయమంటూ తెలిపారు. ఎఫ్‌టియల్ , బఫర్‌జోన్‌లో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయొద్దంటూ ప్రజలకు సూచించారు.


## ఆ మూడు బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కు చెందినవి: టీడీపీ

మొదటి పేజి తరువాయి

బోట్లు నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. ఈ బోట్లు ఒకే రంగును కలిగి ఉండడం, ఒకే సమయంలో గేట్లను ఢీకొట్టడంపై అనుమానాలు ఉన్నాయంటూ సీఎం చంద్రబాబు సహా టీడీపీ నేతలందరూ మొదటి నుంచీ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు మేరకు దీనిపై విజయవాడ వన్ టౌన్ పీఎస్ లో కేసు కూడా నమోదైంది. ఈ బోట్లు ఎవరివి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు షురూ చేశారు. ఈ నేపథ్యంలో, టీడీపీ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర అంశాలు వెల్లడించింది. ప్రకాశం బ్యారేజిని కూల్చి విజయవాడను జలసమాధి చేయడానికి జగన్ రెడ్డి పన్నిన భారీ కుట్ర బట్టబయలైందని పేర్కొంది. ఆ బోట్లు... జగన్ నమ్మినబంటు, వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ కి చెందినవని వెల్లడించింది. మూడు బోట్లను ఒకదానికి ఒకటి కట్టేసి, మూడింటిని కలిపి ఒకేసారి ప్రకాశం బ్యారేజి మీదకు వదిలారని ఆరోపించింది. సరిగ్గా... బ్యారేజికి 12 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్న సమయంలోనే ఇలా చేసి బ్యారేజిని కూల్చేయాలని జగన్ క్రిమినల్ ప్లాన్ వేశాడని టీడీపీ తన ట్వీట్ లో వివరించింది. అదృష్టవశాత్తు బ్యారేజికి ఎక్కువ నష్టం జరగలేదని పేర్కొంది. అయితే, పోలీసులు విచారణ మొదలుపెట్టడంతో వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం మేనల్లుడు కోమటి రామ్మోహన్ పారిపోయాడని వెల్లడించింది. దీనిపై విచారణ కొనసాగుతోందని స్పష్టం చేసింది.

## మౌనమే కేసీఆర్ భాష.. గులాబీ పార్టీకి వరమా? శాపమా?

మొదటి పేజి తరువాయి



గులాబీ పార్టీని దెబ్బ తీయనుందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టే వేళలో అసెంబ్లీకి హాజరైన తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నేత.. అసెంబ్లీ సమావేశం తర్వాత మీడియా ముందుకు వచ్చి మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన కొన్ని వ్యాఖ్యలు చేశారు. కట్ చేస్తే.. ఇప్పటివరకు మళ్లీ మాట్లాడింది లేదు. ఆ మాటకు వస్తే.. ప్రజల ముందుకు కానీ.. మీడియా ముందుకు కానీ వచ్చింది లేదు. ఇదిలా ఉంటే.. గడిచిన కొన్ని నెలలుగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. కానీ.. వేటి మీదా కేసీఆర్ స్పందించింది లేదు. ఆయనేం మాట్లాడతారన్న ఆసక్తి తెలంగాణ ప్రజల్లో వ్యక్తమవుతోంది.అయితే.. ప్రతి దానికి ఒక పరిమితి ఉంటుందన్న విషయాన్ని మర్చిపోకూడదు. అందుకు గులాబీ బాస్ కేసీఆర్ సైతం మినహాయింపు కాదు. ఆయన మౌనంగా ఉండటం వ్యూహంలో భాగం కావొచ్చు. కానీ.. అవసరమైనప్పుడు.. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. ప్రభుత్వం ఏదైనా అంశాల్లో ఫెయిల్ అయినప్పుడు బయటకు వచ్చి.. ప్రభుత్వాలకు చురుకు తగిలేలా మాట్లాడాల్సిన బాధ్యత గులాబీ బాస్ మీద ఉంటుంది. కానీ.. అవేమీ పట్టించుకోకుండా తాను.. తన ఫామ్ హౌస్ కే పరిమితం కావటాన్ని పలువురు తప్పు పడుతున్నారు. వేల కోట్ల నష్టం గతాన్ని పక్కాన పెడితే.. గడిచిన వారం.. పది రోజులుగా ఖమ్మం.. నల్గొండ జిల్లాల్లో చోటు చేసుకున్న భారీ వర్షాలు, ఆ సందర్భంగా విరుచుకుపడిన వరదల కారణంగా లక్షలాది ప్రజల బతుకులు ఆగమాగం అయ్యాయి. మొదటి రెండు రోజులు సహాయక చర్యల విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్న వాదనను గులాబీ దండు తెర మీదకు తీసుకొచ్చింది. ఒకవేళ.. అదే నిజమని అనుకుంటే.. అలాంటప్పుడు గులాబీ బాస్ తెర మీదకు వచ్చి.. సహాయక చర్యల కోసం తపిస్తున్న ప్రజలను కేసీఆర్ పరామర్శించటం లాంటివి చేసి ఉంటే ఎలా ఉండేది? అన్నది ఇప్పుడు చర్చగా మారింది. ఓవైపు కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైతే.. మరోవైపు ఆయన కుమారుడు కమ్ మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో ఉండిపోవటం.. వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న విషయంపై క్లారిటీ వచ్చిన తర్వాతైనా.. ప్రజల కోసం తన టూర్ ను క్యాన్సిల్ చేసుకొని వచ్చేసి ఉంటే బాగుండేది. కానీ..అలాంటిదేమీ చేయకుండా తన టీంతో అదే పనిగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టటం వల్ల ప్రయోజనం ఉండదన్న విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది అంటున్నారు. అవేమీ పట్టనట్లుగా వ్యవహరించే కేసీఆర్ తీరు తెలంగాణ ప్రజల మనోభావాల్ని తీవ్రంగా గాయపర్చినట్లుగా పలువురు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు.. వారికి ఎలాంటి సాయం అందించాలన్న దానిపై స్పష్టత ఉండాలే తప్పించి.. ఎక్కడో దూరాన ఉండిపోయి.. అక్కడి నుంచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేయటం ద్వారా కొంత బజ్ క్రియేట్ చేయటం బాగుంది. అదే సమయంలో గ్రౌండ్ లోనూ అంతేలా పనులు చేసేందుకు వీలుగా గులాబీ సైన్యాన్ని పంపి ఉంటే మరింత మైలేజీ ఉండేదంటున్నారు. అందుకు భిన్నంగా ఉండటం కచ్చితంగా డ్యామేజే అన్న మాట బలంగా వినిపిస్తోంది.

## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ డే వేడుకలు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): ఫిజియోథెరపీ డే సందర్భంగా భగినీ నివేదిత సేవా సమితి లో వారికి ఒక్కరోజుకు అయ్యే ఖర్చు ఇవ్వటం జరిగింది దానితో సహా పండ్లు పలాలు అందిచటం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్లు వి.అశోక్, ఇ.శివ,పి.గంగాధర్,అజీమ్ ,ఎండి యాకూబ్,ఎం ప్రశాంత్, మహ్మద్ అజారుద్దీన్, పిహరీష్, మహిళా ఫిజియో థెరపిస్టులు ,రమ్య,లక్ష్మి, భావన, తబస్సుం, మనీషా ,దీపిక పలువురు పాల్గొనాడం జరిగింది

## టీపీసీసీ అధ్యక్ష పదవీ బీసీలకు ఇవ్వడం చాలా సంతోషకరం

### ఓబీసీ స్టేట్ జాయింట్ కో - ఆర్డినేటర్ పింద్రాల రాందాసు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో టి పి సి సి అధ్యక్ష పదవి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఇచ్చిన శుభ సందర్భంగా స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పింద్రాల రామదాస్, ఆరేంద్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతు బీసీలపై చిత్తశుద్ధి ఉండి బీసీలకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎందుకనగా 2011 జనాభా లెక్కలు చూసుకున్న అదేవిధంగా ఇతర ఎంబీసీ కమిషన్, బీసీ కమిషన్ గాని ఏది చూసుకున్నా కూడా బీసీల పట్ల పరిపూర్ణమైన అవగాహన ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అందుకనే ఒక బీసీ నేతను కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకున్ని అధ్యక్ష పదవి కట్టబెట్టడం అనేది బీసీలకు గర్వకారణం అని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మాయ్యా, సురేష్, నిలా, సునీత, అంజి సాగర్ ఏళ్లుట్ల వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## సొమ్ము ఒకరిది సోకు ఒకరిది! కేంద్రం నిధులు దారి మళ్లింపు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ డిమాండ్!!

## వరద బాధితులను ఆదుకోవాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత పది రోజుల నుంచి ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం అయిందని వెంటనే ప్రభుత్వం రాష్ట్రంలో నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు, వరదలు వచ్చినా ప్రజలు ప్రాణాలు పోయినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన ఈ సందర్భంగా దుయ్యబట్టారు, వానాకాలం సీజన్ లో రైతు భరోసానిధులు ఇప్పటివరకు విడుదల చేయని ప్రభుత్వం మరో నెల రోజుల్లో యాసంగి సీజన్ ప్రారంభమవుతుందని ప్రతి రైతుకు ఎకరాకు ?7500 చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిన సంగతి తెలంగాణ రాష్ట్ర రైతాంగం గమనిస్తున్నారని ఆయన అన్నారు, వ్యవసాయ పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులు ఆశ్రయించి అప్పుచేసి రైతులు వ్యవసాయ పొలాల్లో తమ పంటలను వేసుకున్న తరుణంలో భారీ వర్షాలు ప్రభుత్వ పెట్టుబడి రాకపోవడం వంటి అనేక సమస్యల వల్ల తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఇటీవల రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ఆయన గుర్తు చేశారు, 2 లక్షల రూపాయల పంట రుణమాఫీలో ప్రభుత్వం చేస్తున్న మాయ మాటలు గారడి తప్పుడు లెక్కలను ఆయన ఎత్తి చూపించారు, తెలంగాణ రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులు వివిధ బ్యాంకుల్లో 34 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకున్నారని ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిన సంగతి ఆయన గుర్తు చేశారు, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు మూడు విటల్లో 22 లక్షల మందికి కేవలం 17 వేల కోట్లు రూపాయలు విడుదల చేసిన కూడా అవి కూడా రైతులకు దక్కకుండా బ్యాంకుల్లో సవాల సమస్యలు షరతులు కండిషన్లు ప్రభుత్వం పెట్టిందని అందువలన రైతులకు రుణమాఫీ సకాలంలో అందలేక పోవడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రతి విషయంలో ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన హామీ



మున్నూరు రవీందర్ బిజెపి నాయకుడు

ఇవ్వాలని ఎన్నికల ముందు అధికారం కోసం ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు వెంటనే అమలు చేస్తామని 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు, పదవుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులు పాకులాడుతున్నారని ప్రజా సమస్యలు గాలికి వదిలిపెడుతున్నారని మున్నూరు రవీందర్ ఎద్దేవ చేశారు, ఎన్ని చెప్పినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావడంలేదని రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రంలో ఖండమైన సీట్లను సాధించి 2029 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం అని అన్నారు, ఒకటి కాదు రెండు కాదు అనేక హామీలు మోసపూరితమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఏ విధంగా గుణం పాఠం చెప్పిన విషయాన్ని రాబోయే రోజుల్లో ప్రజా తీర్పు వస్తుందని అన్నారు,వరదల వల్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు రైతులు తీవ్రమైన నష్టాల బాటలో కష్టాలలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు తక్షణ సహాయం అందించకుండా కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఈ ప్రభుత్వం ఎదురుచూస్తుందని ఆయన అన్నారు, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఇటీవల వర్షాల వల్ల దెబ్బతిన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవడానికి ముందుకు రావడం గర్వకారణం అని వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి మొక్కుబడిగా నామమాత్రంగా ప్రకటనలు ఇవ్వడం కాలయాపన చేయడం ఉపసంహరించుకొని తక్షణ సాయం కింద రాష్ట్ర ప్రజలను రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఏ రోజు కూడా పార్టీలకతీతంగా కల్మష లేకుండా వివిధ సంక్షేమ పథకాల పేరుతో కోట్ల రూపాయల నిధులు విదల చేసినా కూడా ఈ ప్రభుత్వం కేంద్రం నిధులు దారిమలిస్తూ అబ్బం గడుపుకుంటూ కేంద్ర ప్రభుత్వం పైన విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు, సొమ్మొకరిది సోకొకరిది అనే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయడం వల్లనే రాష్ట్ర ప్రజలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని అందుకే ప్రజలు గత ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు తెలంగాణ రాష్ట్రంలో గెలిపించడం ఇందుకు నిదర్శమని ఆయన అన్నారు,

# కష్టం ఒకరిది ఫలితం మరొకరిది!!

## చాలీచాలని జీతాలు రోగాలతో కార్మికుల జీవితాలు నాశనం!! సిబ్బంది కొరత తో మున్సిపాలిటీ!!

## వనపర్తి మున్సిపాలిలో కార్మికుల శ్రమదోపిడి!!

నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా నిలిచిందని దేశంలో స్వచ్ఛభారత్ , వికసిత్తు భారత్, పేరుతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు జీవితాలు నిత్యం అంటూ రోగాలకు గురవుతూ మురికివాడల్లో డ్రైనేజీలలో, శ్రమతోపుడికి గురవుతూ బతుకులు వెలదీస్తున్నారు, ఎక్కడ చూసినా ఏముంది ఏ మున్సిపాలిటీలో చూసినా కూడా స్వీపర్లు, కామాటీలు, కష్టాలు అంతా ఇంతా కాదు మారుతున్న కాలానుగుణంగా దేశంలో రాష్ట్రంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ గ్రామపంచాయతీలలో మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కామాటీలు, స్వీపర్లు జీవితాలు దినదిన గండంగా మారుతున్నాయి, వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో చాలీచాలని సిబ్బంది కొరతతో కామాటీలు, స్వీపర్ల పై ప్రతినిత్యం పని భారం పెరగడం మురుగు కాలువల్లో డ్రైనేజీలలో కామాటీలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని అంటూ రోగాలకు గురవుతూ అపరిశుభ్రతకు ప్రతినిత్యం రోగాల బారిన పడుతున్నారు, అంతేకాక పట్టణంలోని వివిధ వార్డులలో స్వీపర్లు రోడ్లు శుభ్రం



చేయడానికి అధునాతన మిషనరీ పద్ధతులు వచ్చినా కూడా వనపర్తి లో మాత్రం రోడ్లను శుభ్రం చేసే మిషనరీలు లేకపోవడం వల్ల స్వీపర్ల బాధలు వర్ణనాతీతం, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య కార్మికుల బాధలు కష్టాలు ఏ ప్రభుత్వం వచ్చినా తీర్చలేక పోతుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, కేవలం నెలకు 16 వేల రూపాయల జీతంతో పనిచేస్తున్నామని ప్రభుత్వ చెలువు దినాలలో కూడా పనిచేయవలసిన పరిస్థితి నెలకొన్నదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వసతులు కల్పించకపోవడం జీతభత్యాలు కూడా సరిపడకపోవడం ఆరోగ్యపరమైన విషయాలలో ఎవరు



పట్టించుకునే దిక్కు లేకపోవడం వంటి అనేక సమస్యలతో మున్సిపల్ కార్మికులు దినదినం గండంగా బతుకులు వెల్లదిస్తున్నారు, వనపర్తి మున్సిపాలిటీలో 15 స్లమ్ ఏరియాలో మురికివాడలు ఉన్నాయి, పట్టణ మున్సిపాలిటీలో 1,2,3,4,5,6,,7,9,10 ,11 20,21 వార్డులు ఉన్నాయి, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఎక్కడ చూసినా అపరశుభ్రత నెలకొన్నది, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ మున్సిపాలిటీలో సిబ్బంది నియామకాలు చేపట్టక ఈ దుస్థితి నెలకొన్నది, పట్టణంలో ఇండ్ల మధ్యన ప్రైవేటు ఇండ్ల స్థలాలు యజమానులు నిర్లక్ష్యం ఖాళీ ప్లాట్లలో కంప చెట్లు చెత్తాచెదారం నిండిపోయింది, దోమలు ,ఈగలు, విజ్రిమిస్తున్నాయి, ప్రతిరోజు పట్టణ మున్సిపాలిటీ అధికారు ప్రచారం చేసినా కూడా ప్రజలు లో మార్పు రాకపోవడం సహకరించకపోవడం మూలంగా దోమలకు, ఈగలకు పెట్టిన పేరుగా వనపర్తి మున్సిపాలిటీ తయారైంది, దీనివల్ల పల్ల డెంగీ మలేరియా, టైఫాయిడ్, తోపాటు విష జ్వరాలు విజ్రింబిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రతినిత్యం కార్మికులు ఎంత శ్రమ పడ్డ ఫలితం దక్కడం లేదు, మున్సిపాలిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు, వనపర్తి మున్సిపాలిటీలోని శానిటరీ సూపర్వైజర్ బంకలి మన్యం తనకు కేటాయించిన వార్డులలో ప్రతినిత్యం కార్మికుల సమక్షంలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అపరిశుభ్రత లోపించకుండా ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు, భారతదేశంలో 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 2019 వరకు స్వచ్ఛభారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాత్మ గాంధీ ఆదేశాలను పాటిస్తూ దేశవ్యాప్తంగా మూల మూలన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విస్తరింప చేయాలని సంకల్పంతో చేపట్టిన ఒక జాతీయ ఉద్యమం రూపంలో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛభారత్ సత్ఫలితాలు ఇవ్వడం లేదు, పరిశుద్ధమైన ఆరోగ్యమైన భారతదేశాన్ని ఆవిష్కరించాలని ప్రధానమంత్రి దేశ రాజధాని ఢిల్లీలో స్వయంగా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి అందరికీ ఆదర్శంగా నిలిచారు, కానీ గ్రామ స్వరాజ్యం పట్టణ సుందరీ కరణ పరిశుభ్రమైన భారతదేశం ఎప్పుడు అమలవుతుందని విమర్శలు వస్తున్నాయి, స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు గాడి తప్పిపోతున్నాయ విమర్శలు వస్తున్నాయి, స్వచ్ఛ భారత్ లో తెలంగాణ రాష్ట్రం లో వీధి కుక్కల వీరంగం, పందులు, దోమలు ఈగలు రాజ్యమేలుతున్నాయని ప్రజలు అంటున్నారు, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పథకంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానం సాధించిందని కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు ప్రకటించింది, కానీ నేటికీ మరుగుదొడ్లు లేక గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు బహిర్భూమికి వెళుతున్న సందర్భాలు ఉన్నాయి, స్వచ్ఛభారత్



కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సత్ఫలితాలు ఇవ్వకుండా ఎక్కడ చూసినా మరుగుదొడ్ల నిర్మాణంలో చేతివాటం భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి, గతంలో నిర్మించుకున్న పాత మరుగుదొడ్లను చూపించి రెండు మూడు సార్లు బిల్లులు తీసుకొని ప్రభుత్వ సొమ్మును స్వాహా చేశారని విమర్శలు కూడా ఉన్నాయి, ముఖ్యంగా మున్సిపాలిటీలో పని చేస్తున్నా శానిటరీ సిబ్బంది, కామాటీలు, స్వీపర్లు, పరిస్థితి దయనీయంగా తయారయింది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు లక్షల రూపాయలు జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం మున్సిపాలిటీలో నిత్యం మురికి కంపులో ఎలాంటి రక్షణ లేకుండా పని చేసినా కూడా కార్మికుల గురించి ఏ నాథుడు పట్టించుకోవడంలేదని ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు, మున్సిపాలిటీలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు చనిపోతే మున్సిపల్ కార్మికులు చనిపోయిన శవాలను స్మశాన వాటికలో దాన సంస్కారాలు చేస్తున్నారు, కానీ అలాంటి మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకమైన పారితోషికం ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ అట్టి పారితోషికం పరుల పాలు అవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రతినెల 30 వేల రూపాయల జీతం చెల్లించాలని, ప్రతి వారాంతం సెలవుతోపాటు నెలలో మరో మూడు రోజులు ప్రత్యేక సెలవులు కేటాయించి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం జనాభాకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలని కార్మికులు కోరుతున్నారు, అంతేకాక మున్సిపాలిటీలోని ప్రతి చిన్న పని కూడా కార్మికుల దగ్గర వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని రాజకీయ నాయకులు కౌన్సిలర్లు, పిల్లలు పుట్టిన జన్మదినం నుంచి చనిపోయే వరకు మున్సిపల్ కార్మికులు ఆయా రాజకీయ నాయకులు , కౌన్సిలర్లు చెప్పింది చేయాలని శుభకార్యాలు, దశదినకర్మలు, ప్రతి పని కూడా మున్సిపల్ కార్మికులు తో చేయిస్తున్నారని, విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా కార్మికుల పట్ల ప్రతి ఒక్కరు చిన్నచూపు చూడకుండా సహకరించాలని కార్మికులు కోరుతున్నారు,

### సిబ్బంది కొరత తో ఇబ్బందులు వనపర్తి శానిటరీ సూపర్వైజర్ బంకలి మన్యం

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో సిబ్బంది కొరత వల్ల పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా నియామకాలు చేపట్టాలని కార్మికులకు పని ఒత్తిడి



పెరుగుతుందని వనపర్తి మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ బంకలి మన్యం అన్నారు, ప్రతినిత్యం వరదలు ,వర్షాలు, వచ్చిన రాకపోయినా ప్రతి వార్డుల్లో మురుగు కాలువలు (డ్రైనేజీలు) నిండిపోతూ చెత్తా చెదారంతో కూడిన కంపు వాసన ఉన్న కార్మికులు ప్రతినిత్యం తమ కష్టాన్ని ధారపోస్తున్నారని ఆయన అన్నారు, కార్మికులపై పని భారం తగ్గించే విధంగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొత్త నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు, ఇటీవల కోసం భారీ వర్షాల వల్ల రాత్రి పగలు నిద్ర లేకుండా కార్మికులు వనపర్తి లోని వార్డులలో తమ తమ విధులను బాధ్యతలను నిర్వర్తిస్తూ అనారోగ్యాలకు గురవుతున్న కూడా పనిచేస్తున్నారని అన్నారు, వనపర్తి మున్సిపాలిటీలో ఉదయం నాలుగు గంటల నుంచి స్వీపర్లు, కామాటీలు తమ విధులను నిర్వర్తిస్తున్నారని, ఎప్పటికప్పుడు కార్మికుల తో పట్టణ పరిశుభ్రత కోసం శానిటరీ శాఖ కృషి చేస్తుందని మన్యం ఈ సందర్భంగా అన్నారు,

## వినాయకుని పూజలో పాల్గొన్న నాగర్ కర్నూల్ ఎస్పీ!!

### జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ హెడ్ క్వార్టర్ లో వినాయక చవితి పండుగ సందర్భంగా గణనాథుడి పూజలో పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పి విఘ్నాలు తొలగి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చతుర్థి సందర్భంగా పోలీసుల సిబ్బంది ఆధ్వర్యంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక విగ్రహం ప్రతిష్టించిన తర్వాత పూజారి సమక్షం లో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయకుడి వద్ద ఎస్పీ స్వయంగా పూజలు నిర్వహించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ ,డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ , సీఐ కనకయ్య , ఆర్ ఐ జగన్ , రాఘవ రావు , నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, ఆర్.ఎస్.ఐ కళ్యాణ్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ భక్తిశ్రద్ధలతో పోలీసు సిబ్బంది సమక్షంలో వినాయక పూజలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఉండ్రాళ్ళ పాయిసం నీ ప్రసాదంగా స్వీకరించారు,

## శిథిలమవడానికి సిద్ధంగా ఉన్న పాకాలేరు బ్రిడ్జి

### చూసి చూడనట్లు అధికారులు.



బయ్యారం,(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై నిత్యం అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయి.ఈ మధ్యకాలంలో ఆర్ అండ్ బి శాఖ నుండి రోడ్డు విస్తరణలో భాగంగా నేషనల్ హైవే రోడ్డుగా ప్రకటించినా..మెయింటెనెన్స్ వర్క్స్ మూలన పడేసిన అధికారులు.అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు కన్నెర్ర చేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే మహబూబాబాద్ ప్రధాన రహదారిపై కొరవి మండలం బంచరాయి తండ గ్రామ సమీపంలో ఉన్న పాకలేరు బ్రిడ్జి మొత్తం వర్షపు నీటితో నిండి నీరు ఎటు కదలకుండా బ్రిడ్జి పైనే ఉండటంతో బ్రీడ్జి శిథిలావస్థకు చేరిందని వాహనదారులు వాపోతున్నారు.బ్రిడ్జి మీద నీళ్ళు వెళ్ళే రంధ్రాలపై ఇసుక మెటలు వెయ్యడంతో వర్షం ఎటు వెళ్ళే వీలు లేక బ్రిడ్జ్ మీదనే నీరు నిలిచింది.వెంటనే పాకాలేరు బ్రిడ్జిపై ఉన్న ఇసుక మెటలు,చెత్త చేదారంతో పాటు ఆగి ఉన్న నీటిని తొలగించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బ్రిడ్జి శిథిలం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.దీనిపై ఆర్ అండ్ బి శాఖ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.లేని ఎడల బంచరాయి తండ సమీపంలో పాకాల ఏరు బ్రిడ్జి కూలడం ఖాయం అని పలువురు అధికారుల తీరును విమర్శిస్తున్నారు.





## ఘనంగా కోరం కనకయ్య జన్మదిన వేడుకలు



టేకులపల్లి మన భద్రాద్రి(గౌతమ్ న్యూస్): ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు టేకులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ కట్ చేసి మాట్లాడుతూ నన్ను గౌరవించి ఎమ్మెల్యే స్థాయిలో నిలబెట్టిన నియోజకవర్గ ధన్యవాదాలు తెలియజేశారు, జన్మదిన వేడుకల్లో బంజారాలు నృత్యం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు, ఎమ్మెల్యేకు మండలంలో ఉన్న వ్యాపారవేత్తలు, ప్రముఖులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, తదనంతరం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవా నాయక్, కోరం ఉమా -సురేందర్ , ఈది గణేష్ ,మధు రెడ్డి, సంజీవ్ నాయక్, మోకాళ్ళ పోషాల్, మాజీ సర్పంచ్ రెడ్యా నాయక్, బోడ మంగీలాల్ నాయక్, సర్దార్ రవి, గుండా నరసింహారావు, ధర్మ నాయక్, ఉండేటి ఇర్మియ , రసమళ్ళ నరసయ్య, బొడ్డు అశోక్, అజ్మీర శివ, మంగీలాల్ నాయక్, తులసి రామ్ , శ్రీనివాసరావు, ఉటకే రామకృష్ణ, కుంజవీరభద్రం, గంగారావు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ఉంది



## ఇంట్లోనే ఉండండి ప్రజలకు కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ విజ్ఞప్తి.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్**): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ఉంది ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకండి చేపలు పట్టడానికి పశువులను మేతకి పొలం పనులకి వెళ్ళవద్దని ఈరోజు అకస్మాత్తుగా చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి లో 80 మిల్లి మీటర్ల వర్షం పడిందని, లోతట్టు ప్రాంత ప్రజల కోసం అవసరం అయితే అధికారులు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తారని అధికార్ల సూచన మేరకు కు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని,భోజన ఏర్పాట్లు అన్ని అధికారులు చూసుకుంటారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పండుగలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి

## సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్**): పాల్వంచ: భారత్ దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచ దేశాలకి ఆదర్శమని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ పరిధిలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన పలు మండపాలను శనివారం సందర్శించి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కునంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ, పాటిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారత దేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేశాలకు దూరంగా ఉంటారని తద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు. ఉత్సవ కమిటీలు భారీ మొత్తాన్ని వెచ్చించి ఉత్సవాలు జరుపుకోవడంతోపాటు పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం సాంప్రదాయమని, ఈ సాంప్రదాయాన్ని భవిష్యత్తులో కొనసాగించి పలువురికి ఆదర్శంగా నిలవాలని, పోలీసు, రెవిన్యూ శాఖల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలకు హాజరైన కూనంనేని నీ కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారటి ప్రసాద్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, కోరే కృష్ణ, జకరయ్య, ఎస్.కె లాల్ పాషా, విజయ్ వేములపల్లి రాజశేఖర్, ఎరుకుల వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, శెట్టి చేరాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ట్రాక్ దుస్తులు పంపిణీ చేసిన

## శివంపేట కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తాలి



నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్**): శివంపేట మండలంలోని దొంతి గ్రామనికి చెందిన 30 మంది యువ క్రికెట్ క్రీడాకారులకు దొంతి కాంగ్రెస్ నాయకులు చుక్క శ్రీనివాస్ 30 మంది క్రికెట్ క్రీడాకారులకు తన సొంత డబ్బుల నుండి ట్రాక్ దుస్తులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త గారి చేతుల మీదుగా పంపిణీ చేయించినారు ఈ సందర్భంగా నవీన్ గుప్తా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించడం అభినందియమని ఆటల వల్ల ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మురళీకృష్ణ జగని వేణు జావేద్ వడ్ల రాజు గంట శ్యాము పిట్ల వేణు కుమార్ జీవన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్**): కొత్తగూడెం : రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనను విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు, నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు.వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు మరియు పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు.

# పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం!!

## నిర్మాణం పూర్తికాని మదనపురం బ్రిడ్జి!!
## మదనపురం ఆత్మకూరు రోడ్డు దిగ్బంధం!!
## పది రోజుల నుంచి రాకపోకలు బంద్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్**): పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజాప్రతినిధుల అసమర్ధత అధికారుల అశ్రద్ధ ప్రజలకు శాపంగా మారింది, వనపర్తి జిల్లా పరిధిలోని మదనాపురం మండల కేంద్రం నుంచి ఆత్మకూరు మండల కేంద్రానికి గత పది రోజుల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి, గత పది



రోజుల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జలదిగ్బంధంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు, ఒకపక్క రాకపోకలు మరోపక్క విపత్తు వల్ల తీవ్రమైనపంటల నష్టం ఇండ్లు భవనాలు కుప్పకూలిపోయాయి, ముఖ్యంగా వనపర్తి జిల్లా కేంద్రం నుంచి మదనాపురం వయా ఆత్మకూర్ వెళ్లే రహదారి నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మదనపురం మండల కేంద్ర సమీలో ఉధృతంగా ప్రవహిస్తున్న సరళ సాగర్ ప్రాజెక్ట్ ఆటోమేటిక్ సైఫాన్ గేట్లు తెరచుకోవడం వల్ల సరళసాగర్ ప్రాజెక్టు నుంచి భారీ మొత్తంలో వరద ప్రవహిస్తూ మదనాపురం మండల కేంద్ర సమీపంలో వాగు దాటకుండా గత పది రోజులు గడిచినా కూడా రాకపోకలు పునరుద్ధరించలేదు సరళ సాగర్ ప్రాజెక్టు నుంచి వరద నీరు ప్రవహించడం వల్ల రోడ్డు చిన్న భిన్నంగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగింది, గత మూడు సంవత్సరాల నుంచి మదనపూర్ మండల కేంద్రం సమీపంలో వాగు పై కాజ్వే బ్రిడ్జి నిర్మాణ గత టిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అసంపూర్తిగా నిర్మాణానికి నోచుకోకపోవడం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని ఆ ప్రాంత ప్రజలు ప్రయాణికులు విద్యార్థులు వ్యాపారస్తులు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, నిత్యం రద్దీగా ఉండే మదనాపురం ఆత్మకూర్ రహదారి ఈ భారీ వర్షాల వల్ల పది రోజుల నుంచి రాకపోకల నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు గత్యంతరం లేక మరో దారిలో వయా అజ్జకోల్ రామన్ పాడు డ్యాం మీద నుంచి అధ్వానంగా గుంతల మయంగా ఉన్న రహదారి వెంట ప్రయాణికులు అష్ట కష్టాలకు గురవుతూ ఆత్మకూర్ చేరుకుంటున్నారు, వనపర్తి జిల్లా నుంచి వయా కొత్తకోట, మదనపురం, కొత్తపల్లి, బాలకృష్ణ పురం, ఆత్మకూరు వరకు ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రయాణికులు విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారు, మదనపురం మండల కేంద్రం సమీపంలో గత కొన్ని సంవత్సరాల నుంచి వాగు పై బ్రిడ్జిని నిర్మించని ప్రభుత్వాలు గత పాలకుల నిర్లక్ష్యం అసమర్థత వలనే ఎంతోమంది ఇప్పటికి వరద ధాటికి ప్రణాలు బలి తీసుకున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృషి వల్ల బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించినప్పటికీ అట్టి బ్రిడ్జి నిర్మాణం 2024 సంవత్సరం వచ్చినా కూడా ఇప్పటికీ పూర్తి కాలేదు, 2022 సంవత్సరంలో ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు భారీ వరదలు వచ్చిన సందర్భంలో పొంగిపొర్లుతున్న వాగు దాటుతున్న సందర్భంలో ఐదు మంది నీటిలో గల్లంతై ప్రాణాలు బలికి తీసుకున్నారు, అప్పట్లో ఈ సంఘటన సంచలనం సృష్టించినప్పటికీ బ్రిడ్జి నిర్మాణం మాత్రం ఇప్పటికి పూర్తి చేయలేకపోయారు, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రజల తలరాతలు మారడం లేదని ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం మదనాపురం బ్రిడ్జి నిర్మాణం ఒకటే చాలు అని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మదనాపురం వాగుపై వంతెన నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం నిధుల కేటాయించి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలిపెట్టారు, బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్న కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం రాజకీయ ,కుట్ర వ్యక్తిగత కక్షలు స్వార్థం కోసం బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారని ప్రజలు అంటున్నారు, ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం దేవరకద్ర శాసనసభ్యుడుగా గెలుపొందిన జి మధుసూదన్ రెడ్డి అప్పట్లో ప్రతిపక్ష పార్టీ నాయకునిగా ఉంటూ బ్రిడ్జి న నిర్మాణం కోసం కాంగ్రెస్ అప్పటి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ గత ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన జి మధుసూదన్ రెడ్డి మదనాపూర్ బ్రిడ్జి నిర్మాణం పనుల విషయంలో నిర్లక్ష్యం వహించడమే కాక ఇప్పటివరకు భారీ వరదల వల్ల గత పది రోజుల నుంచి రాకపోకలు నిలిచిపయినప్పటికీ ఆయన స్పందించలేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు, ఎమ్మెల్యే జి మధు,సూదన్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించడం వల్ల ఆయన రాలేకపోయాడని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు, కానీ ప్రజల సమస్యల కోసం నిరంతరం కట్టుబడి పని చేస్తామని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాని ఏ కష్టం వచ్చినా ఏ నష్టం వచ్చిన నేను ఉంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే ఇంత ఘోరంగా మదనపూర్ నుంచి ఆత్మకూరుకు రాకపోకలు నిలిచిపోయిన కూడా ఏ అధికారి కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా పట్టించుకోకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారని ప్రజలు అంటున్నారు, వాగులు వంతెనలు నిర్మాణానికి నోచుకోకపోవడం వల్లనే ఎంతోమంది ప్రయాణికులు ప్రజలు భారీ వరదలకు కొట్టుకుపోయి ప్రాణాలు బలి తీసుకున్నప్పటికీ గత సంఘటనలో దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన చేస్తున్నారు, సంవత్సరాల తరబడి ఈ సమస్య ఈ ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యత గల పెద్ద సమస్యగా మిగిలిపోయింది, ఇప్పటికైనా మదనాపూర్ మండల కేంద్రం సమీపంలో గల వంతెన బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని రాకపోకలను పునరుద్ధరించాలని లేనిపక్షంలో ఉద్యమాలు ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రజలు ఈ సందర్భంగా హెచ్చరించారు, 2022లో వచ్చిన వరదల వల్ల వరద తాకిడికి కొట్టుకుపోయి ప్రాణాలు బలికొన్న సంఘటన గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలు సూచించారు, ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాకపోవడం వల్ల మదనాపూర్ మండల పరిధిలోని నెల్విడి, కొత్తపల్లి, కొన్నూర్, ద్వారకా నగర్, దుప్పల్లి, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, భారీ వర్షాలు వస్తే



చాలు మదనాపూర్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజల కష్టాలు బాధలు వర్ణనాతీతం ఒకపక్క బ్రిడ్జి నిర్మాణం మరోపక్క సరళ సాగర్ ప్రాజెక్టు దగ్గరికి వెళ్లడానికి కూడా రహదారి దిగ్బంధం అయిందని కానాయిపల్లి చెరువు గేట్లు ఎత్తడం వల్ల వరద నీరు భారీగా ప్రవహిస్తూ సరళ సాగర్ డ్యాం దగ్గరకు వెళ్లడానికి అవకాశం లేకపోతే ఉందని సరళ సాగర్ వెళ్లడానికి చుట్టూ తిరిగి వెళ్లవలసిన పరిస్థితి నెలకొన్నదని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు, మొత్తం మీద మదనాపురం మండలం లోని ప్రజలు రైతులు విద్యార్థులు ప్రతి సంవత్సరం ఆకస్మికంగా వస్తున్న వరదలు తుఫాన్ , అల్పపీడనం వంటి భారీ వర్షాల కు కష్టాలు తప్పడం లేదని ప్రజలు ఈ వర్షాలకు ప్రాణాలు పోయిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మదనాపురం మండల కేంద్రం సమీపంలో ప్రధాన రహదారి పై బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు రాకపోకలకు అంతరాయం ఏర్పడి ఆందోళన చెందుతున్నారు,

### వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

#### గుబ్బ శ్రీనివాస్ శెట్టి డిమాండ్



మదనాపురం నుంచి ఆత్మకూరు వెళ్లడానికి గత పది రోజుల నుంచి భారీ వర్షాల వల్ల రాకపోకలు నిలిచిపోవడం ప్రయాణికులు ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు కళాశాలలకు వెళ్లలేని దుస్థితి నెలకొన్నదని వెంటనే బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించి రాకపోకలను కొనసాగించాలని మదనపూర్ మండల కేంద్రానికి చెందిన గుబ్బ శ్రీనివాస్ శెట్టి డిమాండ్ చేశారు, ఈ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉందని ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదని గతంలో భారీ వర్షాలకు ఇదే వాగులో ఐదు మంది నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు గాలికి వదిలిపెట్టిన సంఘటన ఎందుకు పాలక ప్రభుత్వం లేదని ఆయన ప్రశ్నించారు, మదనాపూర్ మండల కేంద్రం సమీపంలో ఉన్న వాగు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగిస్తుందని బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వరకు ఇదే పరిస్థితి ఉంటుందని కాబట్టి ప్రజాప్రతినిధులు స్పందించి బ్రిడ్జిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు, గతంలో జరిగిన ప్రాణానష్టం మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, ప్రతిరోజు ఆత్మకూరు నుంచి వయా మదనాపూర్, కొత్తకోట నుంచి వనపర్తికి విద్యార్థులు వివిధ కళాశాలలో పాఠశాలలో చదువుకోవడానికి వెళ్తుంటారని విద్యార్థుల సమస్యలు ప్రయాణికుల సమస్యలను గుర్తించి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు,

### బ్రిడ్జి నిర్మాణం ప్రజలకు శాపం!!

#### కురువ రమేష్



వనపర్తి జిల్లా పరిధిలోని మదనాపూర్ మండల కేంద్రానికి సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ప్రజలు ప్రాణాలు బలి తీసుకుంటున్నారని మదనాపూర్ మండల కేంద్రానికి చెందిన కురువ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు, 2022 సంవత్సరంలో వచ్చిన భారీ వర్షాల వల్ల ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల అనేకమంది వరద తాకిడికి నీటిలో కొట్టుకుపోయి ప్రాణాలు బలి కొన్నారని అయినా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదని ఆయన అన్నారు, వనపర్తి నుంచి ఆత్మకూరు వెళ్లే ప్రధాన రహదారి మదనాపూర్ మండల కేంద్రానికి సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని పక్కనే గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేయడానికి నిధులు విడుదల చేసిన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని ఆయన అన్నారు, గత పది రోజుల నుంచి మదనాపురం నుంచి ఆత్మకూరు వరకు రాకపోకలు నిలిచిపోయాయని అయినా కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు గురవు తున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు గాలికి పోతున్నాయని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటివరకు రాకపోకలు పునరుద్ధరించకపోవడం బాధాకరమని అన్నారు,

# రావిలాల గ్రామంలో అన్ని తామే చేస్తున్న




## విజ్ఞాన దర్శిని, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, శ్రీస్వామి నాయక్ మెమోరియల్ సొసైటీ

మానుకోట జిల్లా ప్రతినిధి(**గౌతమ్ న్యూస్**): మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం, రావిలాల గ్రామంలో విజ్ఞాన దర్శిని, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, శ్రీ స్వామి నాయక్ మెమోరియల్ సొసైటీ సంయుక్తంగా సుమారు 150 కుటుంబాలకు దుప్పట్లు, బట్టలు పంపిణి. రావిరాల గ్రామంలో వరద బాధితులకు అండగా స్వచ్ఛంద సంస్థలు. స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా వరద బాధిత 150 కుటుంబలకు దుప్పట్లు, బట్టలు పంపిణి. రావిలాల గ్రామ వరద బాధిత కుటుంబాలకు, దేశ సేవలో భాగం అవుతున్న స్వచ్ఛంద సంస్థల చేయూత. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థలు విజ్ఞాన దర్శిని, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, శ్రీ స్వామి నాయక్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రావిరాల గ్రామంలో తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన చెరువు కట్ట తెగిపోయింది గ్రామ పై భాగంలో ఉన్నటువంటి కొత్తపెల్లి చెరువు కూడా తెగడంతో ముంచెత్తిన వరదతో రావిరాల గ్రామంలో సుమారు 150 కుటుంబాలు సర్వం కోల్పోయాయి. గ్రామానికి చెందిన అనేక కుటుంబాలకు చెందిన సరుకులు కొట్టుకుపోయాయి. పలు కుటుంబాల చెందిన గొర్లు కూడా వరదలో కొట్టుకుపోయాయి. ఇండ్లన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో రావిరాల గ్రామంలోని వరద బాధితులను ఆదుకోవడానికి ఈ మూడు సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా శనివారం దుప్పట్లు, బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విజ్ఞాన దర్శిని- రమేష్, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ - మోహన్ శాస్త్రవేత్త, శ్రీ స్వామి నాయక్ మెమోరియల్ సొసైటీ - శశికళ బ్యాంకు మేనేజర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు దాతల నుంచి ఆర్ధిక సహకారం తీస్కొని, దుప్పట్లు మరియు బట్టలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్, ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ ప్రతినిధులు సుమన్ రమేష్, గణేష్, శ్రీ స్వామి నాయక్ మెమోరియల్ సొసైటీ ప్రతినిధులు, ఎంపీడీవో బాలరాజు, హెడ్ మాస్టారు లింగారెడ్డి, సెక్రటరీ అరుణ, గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల జగ్గయ్య, సీనియర్ జర్నలిస్ట్ అశోక్, విజ్ఞాన దర్శిని ప్రతినిధులు శోభారాణి, గణేష్, రజాక్, ములుక రవి, చిట్టబోయిన మహేష్, అశోక్, యువకులు మండలి శ్రీకాంత్, కారేం ప్రశాంత్, తూళ్ళ వివేక్, సరేష్, గ్రామ పెద్దలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న రావిరాల ప్రజలను ఆదుకోవడం సామాజిక బాధ్యత అని అన్నారు. ముందు ముందు కూడా గ్రామంలో ఉన్నటువంటి పేద విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ప్రయత్నం చేస్తామని భరోసా కల్పించారు. ఈ వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాధలో వున్న మా కుటుంబాలకు సహాయం చేయడానికి ఎక్కడెక్కడో నుంచి వచ్చిన సంస్థలకు ధన్యవాదములు తెలుపుతూ, ఉచితంగా దుప్పట్లు పంపిణి చేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## యూపీఎస్సీ మరియు బస్తి దవాఖాన ను పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం యూపీఎస్సీ మరియు బస్తీ దవాఖాన సిగ్నల్ కాలనీ మెడికల్ క్యాంపులను పరిశీలించిన



సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వర్షాకాల పరిస్థితుల దృశ్య సెలవులు లేకుండా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆదివారం కూడా మెడికల్ క్యాంపుల ను పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్కరికి బిపి మరియు జ్వరం బారిన పడిన అందరిని పరీక్షించి మందులు ఉచితంగా అందజేయడం, అలాగే ఔట్ పేషెంట్ రిజిస్టర్ను పరిశీలించారు. అలాగే ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు చికిత్సలు అందించాలని, ఈ సమయంలో వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని మరియు మంచి నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని, పరిసరాల పరిశుభ్రత మరియు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, అలాగే ఈ వర్షాకాల పరిస్థితుల దృశ్య సిబ్బంది వైద్యం అందించేందుకు ముందుండాలని, ఎవరికీ కూడా ఎలాంటి సెలవులు లేవని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, స్టాఫ్ నర్స్ భవాని, సువర్ణ, విజయ, అనిత, ఫార్మసిస్ట్ సృజన మరియు హెల్త్ అసిస్టెంట్ రాజేందర్, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలలో కోనేరు నాగేశ్వరరావు పబ్లిక్ స్కూలు అథ్లెట్లు కు 3 పతకాలు

### జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కె. మహీధర్ అభినందించారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండాల మండలం ,కాచనపల్లి లో నిర్వహించిన జిల్లా స్థాయి జానియర్ అథ్లెటిక్స్ పోటీలలో కేఎన్ఆర్(బి బి పి ఎస్) కోనేరు నాగేశ్వరరావు బిల్డింగ్ బ్లాక్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వై.సుశాంత్ ద్వితీయ స్థానం మరియు ఆర్.రాహుల్ తృతీయ స్థానం 1000 మీటర్స్ పరుగు పందెం లో సాధించారు. అదేవిధంగా 400 మీటర్స్ పరుగు పందెం లో ఎస్.కె ఇర్ఫాన్ తృతీయ స్థానం పొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ కె.మహిదర్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ విజయ లక్ష్మి పాల్గొని పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు.

## తోటి ఉపాధ్యాయురాలికి తెలంగాణ వొకేషనల్ టీచర్స్ యూనియన్ ఆర్థిక సహాయం...!!



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఇటీవల తుఫాన్ ప్రభావంతో బారి వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలోని మున్నేరు వాగు ఉప్పొంగడంతో వాగు పరివాహ ప్రాంతంలో ఉన్న ఇల్లులు నిట మునగడం జరిగింది. అందులో తెలంగాణ మోడల్ స్కూల్ కేసముద్రం కి చెందిన వొకేషనల్ టీచర్ అరుణ మేడం నివసిస్తున్న కాలనీ నివాసం పూర్తిగా నిట మునగడంతో వారు ఆర్థికంగా నిరాశ్రయులయ్యారు అని విషయం తెలుసుకొని మన యూనియన్ తరుపున వారికి నిత్యావసర వస్తువులు మరియు కొంత ఆర్థిక సహాయం, మొత్తం 21,000/- రూపాయలు యూనియన్ తరుపున ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వొకేషనల్ టీచర్స్ రాష్ట్ర అధ్యక్షులు ఇంజం శివకుమార్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డీ, ఇస్మాయిల్, వినోద్, పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కనకయ్య జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా నాయకుడు





అందరివాడు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన వేడుకల సందర్భంగా కోరం కనకన్న సూచన మేరకు గత కొంతకాలంగా వర్షాలు కురుస్తూ నిరుపేదలైన వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది..చల్ల తిరుపతమ్మ సింగారం టు కాలనీ, పెరుగు ఉపేంద్ర బీసీ కాలనీ, నీలం లక్ష్మయ్య ముదిరాజ్ బజార్ విడుదల సరోజన కొత్తపేట ఎస్సీ కాలనీ నిర్వాసితులకు నిత్యవసర సరుకుల కూరగాయలు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం



జరిగింది....ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, మాచర్లసుక్కయ్య,తిప్పారపు మదన్, దారం రఘుపతి, ఉన్నావ్ రామయ్య, మాచర్ల వెంకన్న,బొట్ల గోపి,వీరేష్, భూక్య శ్రీను, భూక్య బాలకృష్ణ, కొండ సంతోష్, భూక్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఆర్ఆర్ సర్వీస్ సెంటర్, నందు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రియతమ నేత ఆదివాసి ముద్దుబిడ్డ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బర్తడే వేడుకలు, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు సనప సోమేశ్ బత్తిని రామ్మూర్తి గౌడ్ గోపాల్ నాయక్ సొసైటీ డైరెక్టర్ సీతారామిరెడ్డి పోలేబోయిన వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి పర్షిక రాజు బుగ్గారపు నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ ,పూసం రమేష్ , రాజేందర్, చల్ల గోవర్ధన్, కోడి అరుణ్, నదునూరి లింగయ్య, గుగులోతు రమేష్, గలిగి వెంకన్న, క్రాంతి ఉపేందర్ ,మోహన్ రావు, బోయిని లింగన్న ,పర్సుక రమ, బాయమ్మ, తాటి అమల, వెంకటమ్మ ,వాసం అరుణ, సావిత్రి, మేఘన, పురుషం, రమణ ,చాట్ల నాగమ్మ ,సమ్మమ్మ ,ఈసం లక్ష్మి, చింత ప్రసాద్ ,కారం భాస్కర్, బుగ్గారపు సురేష్ ,చాట్ల వెంకన్న, రాందాస్ ,మహేష్ ,చెరుకుపల్లి రవి, రాములు, తాటి లక్ష్మీనారాయణ, తాటి కృష్ణమూర్తి, , సుర్ణ పాక సంతోష్ ,సురబాక సుర్ణపాక రాజ్ కుమార్ ,చింత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు గ్రామస్థులకు అండగా భారత్ వికాస్ పరిషత్ సంస్థ

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): సెప్టెంబర్ 1వ తారీకున కురిసిన అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని మానుకోట జిల్లాలో గల మన్నెగూడెం శివారు దుబ్బతండ గ్రామస్థుల ఇండ్లు కూలిపోయి, నిత్యావసర వస్తువులు లేక, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ వారు, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత్ వారి ప్రోత్సాహంతో మరియు అదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారితో సంయుక్తంగా సేవా దృక్పథంతో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, వంటపత్రాలను 50 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ విచ్చేసి, భారత్ వికాస్ పరిషత్ సంస్థ చేస్తున్నటువంటి సేవలను అభినందించారు. గ్రామస్థులకు వైద్యపరమైన సేవలలో ఎటువంటి లోటు లేకుండా చూస్తామని హామీఇచ్చారు. భారత్ వికాస్ పరిషత్ మానుకోట అధ్యక్షులు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ ఆధ్యాత్మిక గురువు వివేకానంద స్ఫూర్తి తో దేశంలో 84 వేల సభ్యులు గల అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ అని 61 సంవత్సరాల నుండి సేవా దృక్పథంతో ముందుకుసాగుతుందని, సంస్థ ద్వారా ఎందరికో అవయవ విచ్ఛేదనం జరిగిన రోగులకు కృత్రిమ అవయవాలను ఉచితంగా అందజేస్తుందని మరియు ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నాం అని తెలియజేశారు. దుబ్బతండ పంచాయితీ కార్యదర్శి చందు మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ వారి సేవలను కొనియాడారు. గ్రామ సభ్యుడు మంగిలాల్ మరియు గ్రామసభ్యులు మాట్లాడుతూ మా గ్రామాన్ని ఆదుకున్న భారత్ వికాస్ పరిషత్ మానుకోట మరియు అదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రధాన కార్యదర్శి ఓబిలి శెట్టి రామకృష్ణ, కోశాధికారి జైప్రకాష్, దక్షిణ భారత దేశ ప్రాంతీయ కార్యదర్శి వి.వి నాగేందర్, భారత్ వికాస్ పరిషత్ మానుకోట స్థాపకులు చలపతి రావు, ప్రభాకర్ రెడ్డి, పూనమ్ మల్పాని, శ్రావణ్, ఓం ప్రకాష్, ప్రభాకర్ రావు, విజయ్, ద్వారక, గోపాల్, గోవింద్, అజయ్, విశ్వనాథం, రక్షిత, సార్థక్, కృష్ణవేణి సంస్థ ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, అవుల శ్రీనివాస్ మరియు విద్యార్థులు, అదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎంప్లాయ్ సుధాకర్ పాల్గొన్నారు.

# వినాయకుని తో పాటు మొక్కను కూడా పూజించండి

### మొక్కల రాజశేఖర్ ను అభినందించిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : మట్టి మొక్క గణపతిని మరియు గణేష్ మండపాల్లో వినాయకుని తో పాటు మొక్కను కూడా పూజించండి అనే కార్యక్రమం కు శ్రీకారం చుట్టిన మొక్కల రాజశేఖర్ ను అభినందించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా మట్టి విత్తన మొక్క గణపతిని పూజించాలని ప్రతి ఒక్కరూ గణపతి పూజలో మొక్కల్ని కూడా పెట్టి పూజించాలని ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కొట్టూరు సుర్వి రాజశేఖర్ గత 2019 వ సంవత్సరంలో ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, నేడు వాతావరణ సమతుల్యత లేకపోవడం వల్ల ఎన్నో ప్రకృతి వైపరీత్యాలు జరుగుతున్నవి, కావున వివిధ శుభ సందర్భాల్లో శుభ కార్యక్రమాల్లో అన్ని మతాల వారి పండగలలో మొక్కలనీ పెట్టి పూజించాలని వారు కోరుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాబు క్యాంపులో గౌరవ హెచ్ఎం నీరజ కి మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు మట్టి మొక్క గణపతులను అందజేసి ప్రతి వినాయక చవితి కూడా వినాయక పూజ మండపాల్లో మొక్కలు పెట్టాలని, పూజల అనంతరం ఆ మొక్కల్ని నాటాలని లేదా భక్తులకు అందజేయాలని వారు కోరారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం పట్టణం లో 11 గణేష్ మండపాల్లో గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సభ్యులకు మొక్కలను అందజేశారు వారిలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి , సిపిఐ సీనియర్ నాయకులు గోపికృష్ణ , ఇంగ్లీష్ మీడియా బాలు, వనమా శివ, హనుమాన్ శ్రీనివాస్, ప్రసాద్, అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్, బి లక్ష్మీ , సుధీర్ ,నాగేంద్ర, శివ, కృష్ణ కు మొక్కలని మరియు మట్టి మొక్క గణపతి చేసి గణేషు పూజలో పెట్టాలని కోరారు, వారందరూ కూడా గణేశుని వారి యొక్క పూజలో మొక్కలను కూడా పెట్టి పూజించినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలుపుతునారు, ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతామాలక్ష్మి దంపతులు మొక్కలు రాజశేఖర్ చేసినటువంటి కార్యక్రమాన్ని కి అభినందించారు. ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచు తధని అన్నారు మరియు రామవరం ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్ ను అభినందించారు.

## మార్కండేయ శివాలయంలో పద్మశాలి దేవాలయ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం మార్కండేయ శివాలయంలో దేవాలయ అభివృద్ధి కమిటీకి సంబంధించి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. కమిటీ ముఖ్య ఉద్దేశం రెండు సంవత్సరాలకు ఒకసారి కమిటీని మార్చడం జరుగుతుంది, కానీ రెండు సంవత్సరాల సమయం ముగిసి ఆరు నెలలు అవుతున్న పద్మశాలి కులసంఘానికి గాని, కమిటీ సభ్యులు కానీ ఎలాంటి తీర్మానం లేకుండానే వారి ఇష్టారాజ్యంగా



వ్యవహరిస్తున్నారు. కమిటీ సభ్యులు కులసంఘ సభ్యులు ముక్తకంఠం తోటి పాత కమిటీ రాజీనామా చేయాలి. నూతన కమిటీ ఎన్నిక జరగాలి అని, ఈ కమిటీ అభివృద్ధి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న మాట్లాడుతూ పద్మశాలి అందర్నీ ఒకటి చేస్తూ అందరికి సభ్యత్వం ఇవ్వాలని, మహబూబాద్ జిల్లా అయిన సందర్భంగా గత 25 సంవత్సరాల నుండి దేవాలయం కోసం కృషి చేసిన పూర్వ అధ్యక్షులు, కమిటీ సభ్యులు అందరిని గౌరవిస్తూనే ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నూతన కమిటీ నిర్మాణం జరగాలని, ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేవాలయ సేవ ట్రస్టును ఏర్పాటు చేసుకొని పద్మశాలి కులస్తులు ఒక్కతాటిపై నడవాలని అన్ని కులసంఘాలతో సమానంగా ఆదర్శంగా ఉండాలని వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కమిటీ సభ్యులు కులసంఘ సభ్యులు వందమంది వరకు పాల్గొని వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని వచ్చిన వక్తలు డిమాండ్ చేశారు. పద్మశాలి సంఘం నాయకులు ఇస్తారానుసారంగా వివరిస్తూ ఎవరి మాట వినకుండా నడుస్తున్నారు. పద్మశాలీలు ఏకతాటిపై వచ్చి దేవాలయ సేవా ట్రస్టును కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు వెంటనే రాజీనామా చేయాలి. ఎవరి ఇష్టానుసారం వారు నడిస్తే దీన్ని సేవ ట్రస్ట్ అన్నారు. కావున జిల్లా పద్మశాలీలు ఏకతాటిపై వచ్చి, నూతన కమిటీని తరగతినా పూర్తి చేయాలి. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిని తీసి నూతనంగా ఉత్సాహంగా ఉన్న వారిని కమిటీలోకి ఆహ్వానించి పద్మశాలీల ఆత్మగౌరవాన్ని కాపాడాలి.

## ఘనంగా పుట్టినరోజు ఎమ్మెల్యే కోరం కనకయ్య వేడుకలు!!



టేకులపల్లి మన భద్రాద్రి (గౌతమ్ న్యూస్): ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన



వేడుకలు కుంటల గ్రామపంచాయతీ లో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోకాళ్ళ రమాదేవి -పోషాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ యూత్ సభ్యులకు గ్రామ పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు, జన్మదిన వేడుకల్లో ఆదివాసి నృత్యం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపారు, ఈ కార్యక్రమంలో దానసరి కృష్ణయ్య, కోటయ్య, అశోక్ బిక్షమయ్య,నాగేశ్వరావు, చింత భద్ర ,అలెం భద్రయ్య, బానోతు రాములు, బుగ్గ రమేష్, సుహాసిని తోలెం లక్ష్మి, రాధా, పిల్లలు పెద్దలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

### 30 వేల విలువగల నిత్యవసర వస్తువుల పంపిణీ..



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఆశ భవన్ చిల్డ్రన్ హోమ్ అనాధ ఆశ్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు శాసన సభ సభ్యులు కోరం కనకయ్య 63 వ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లల తో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారికీ నెలకు సరిపడా 30 వేల విలువగల వస్తువులను ఉదయం టిఫిన్ నుండి సాయంత్రం డిన్నర్ వరకు సంబంధించిన అన్నీ వస్తువులన్నీ అనాధ పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలును దృష్టిలో ఉంచుకొని ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యంగా





కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాబట్టి మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు మీరు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు ముసలయ్య, ప్రవీణ్ నాయక్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, వీరారెడ్డి, నాగేశ్వరరావు, వెంకటపతి షేక్ బాబా సాహెబ్, చంద్రారెడ్డి, ఉపేందర్, ప్రభాకర్, సుమన్, సుధాకర్ రెడ్డి, సురేష్, ప్రదీప్, రాంబాబు, బాలరాజు రామయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ కమిషన్ చైర్మన్ గా కొత్తగూడెం లోని రామవరం ప్రాంతవాసి ఆకునూరి మురళి. రిటైర్డ్ ఐఏఎస్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భవించిన అనంతరం విద్యాశాఖలో ఇంత అత్యున్నత పదవి కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం ప్రాంతవాసి ఆకునూరు మురళి కి దక్కడం ఈ ప్రాంత వాసుల్ని ఆనందానికి గురిచేసింది విద్యా శాఖలో నూతన ఒరవడికి అంకురార్పణ జరగడం, విద్యా విధానానికి కొత్త పుంతలు తొక్కడం విద్యా విధాన సంస్కరణలతో మౌలిక వసతుల కల్పనకు ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ లాంటి నిష్కల్మష నిరాడంబరుడు ఎంపిక కావడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని తెలంగాణ విద్యా విధానానికి కొత్త ఊపిరిని ఇచ్చారని, అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కి కలెక్టర్ గ విధులు నిర్వహించి ఇటీవలే విఆర్ఎస్ ద్వారా రిటైర్ అయ్యారని ఐఎన్టియుసి జిల్లా నాయకులు ఎస్.కె గౌస్ అన్నారు. కొత్తగూడెం లోని రామవరం ప్రాంతానికి చెందిన ఆకునూరు మురళి కి క్యాబినెట్ హెూదా కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 341వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గ్రామం ,మండలం ఖానాపురం , వరంగల్ జిల్లాకు చెందిన " ఆర్.ఎం.పి డాక్టర్ బారిగేలా వీరన్న - ఉమారాణి దంపతుల కుమారుడు బారిగేలా తరుణ్ సాయి పుట్టినరోజు " సందర్భంగా ఆర్.ఎం.పి డాక్టర్ బారిగేలా వీరన్న - ఉమారాణి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 341వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి డాక్టర్ బారిగేలా వీరన్న - ఉమారాణి , బారిగేలా హేమంత్ సాయి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి రూ.1లక్ష చెక్కు అందజేత



ఖానాపురం(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన మనేపల్లి శివ అనే జర్నలిస్టు గతంలో మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సహకారం అందించారు. ఆదివారం హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న ప్రజా పాలనలో జర్నలిస్టుల సంక్షేమం కార్యక్రమంలో మృతి చెందిన పలువురు జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగా మానేపల్లి శివ భార్య లతకు రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా రూ.1లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభుడు కోదాటి గోపాల కృష్ణ, ఐజేయు నాయకులు శీలం రమేష్, తోట సుధాకర్ తదితరులున్నారు.

## మోకుదెబ్బ ఖమ్మం జిల్లా నూతన కమిటీ నియామకం

### జిల్లా అధ్యక్షులుగా బండి




ఖమ్మం (గౌతమ్ న్యూస్): ఖమ్మం కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకట్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, మోకుదెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఖైరి అనిల్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కల్లు గీత వృత్తి రక్షణ కుల ధమాషా ప్రకారం గౌడ కులస్తులకు ఆర్థిక, రాజకీయ విద్య, వైద్యం సామజిక అన్ని రంగాలలో వాట కోసం గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ గత 28 సంవత్సరాలనుండి పోరాడుతూ ఎన్నో హక్కులను సాధించిన సంఘం మనది అన్నారు. గత 6 సంవత్సరాలనుండి ఖమ్మం జిల్లాలో మోకుదెబ్బ సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానికి తీసుక వెళ్లిన ఘనత మన మంద రామారావు గౌడ్ దె అన్నారు తను అకాల మరణం చెందడం మోకుదెబ్బ కు జిల్లా గౌడ సామజిక వర్గానికి తీరని లోటు అన్నారు మంద రామారావు మన మధ్య భౌతికంగా లేకపోయినా వారి ఆలోచన విధానం పోరాట స్ఫూర్తి మన మధ్యలో సజీవంగానే ఉంటుంది అన్నారు. ఈ సమావేశం అనంతరం నూతన జిల్లా కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన నాయకులను రాష్ట్ర కమిటీ నాయకులు శాలువాలతో పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ జిల్లా అధ్యక్షులుగా బండి నాగేశ్వరావు గౌడ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా తండ ఉప్పలయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా తాళ్ళ శ్రీనివాస్ గౌడ్ , బిచ్చల అన్వేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా, మరికంటి వెంకట్ గౌడ్, బోలికొండ శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శులుగా , పంది శ్రీనివాస్ గౌడ్, , గడ్డమీది రామారావు గౌడ్ అధికార ప్రతినిధిగా , బండి ఉపేందర్ గౌడ్ , గడ్డం ఉపేందర్ గౌడ్, న్యాయ సలహాదారులుగా తిరుమల రావు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తృటిలో తప్పిన ప్రమాదం.. కంచరపాలెంలో కూలిన రైల్వే గోడ

**అమరావతి,:** విశాఖలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ప్రమాదం తప్పింది. జోరు వానలకు తడిచి గోడలు కూలిపోతున్నాయి. మరోవైపు.. కంచరపాలెంలో రైల్వే గోడ కూలిన ఘటన చోటు చేసుకుంది. దీంతో.. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. గవర కంచరపాలెంలో ఇళ్లకు ఆనుకొని రైల్వే గోడ ఉండటంతో.. అది కూలి కార్లు, బైక్ లు, కరెంట్ పోల్స్ ధ్వంసం అయ్యాయి. ఇదిలా ఉంటే.. కూలిన రైల్వే గోడ పక్కన వినాయక మండపం ఉంది. గోడ కూలిన సమయంలో వినాయక మండపంలో చిన్నారులు ఉన్నారు. అయితే.. మండపంలో ఉన్న చిన్నారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వానలకు మిగిలిన రైల్వే గోడ ఎక్కడ కూలి విద్యుత్ స్తంభాలు, ఇంటిమీద పడిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు.. బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ క్రమంలో.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచనతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అంతేకాకుండా.. విశాఖ, అల్లూరి జిల్లా, అనకాపల్లి, కాకినాడ, యానంలకు భారీ వర్షంతో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు విశాఖ వాతావరణ శాఖ అధికారులు. విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఫ్లాష్ ఫ్లాట్ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తీవ్రవాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకి 40 నుంచి 50 కి.మీ గరిష్టంగా 70 కిలోమీటర్ల బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. రేపు సాయంత్రం లేదా రాత్రి పూరి- దిఘా మధ్య తీవ్ర వాయుగుండం తీరాన్ని దాటే అవకాశం ఉందన్నారు. కళింగపట్నం, భీమునిపట్నం, గంగవరం, కాకినాడ పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు విశాఖ వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# హిందూ టీచర్లకు నిలువనీడేది...




ప్రపంచంలో ఎక్కడైనా గురువుకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. భారతదేశంలో కూడా ఇదే స్థితి ఉంది. కానీ మతోన్మాదంతో చెలరేగిపోతున్న బాంగ్లాదేశ్‌లో హిందూ ఉపాధ్యాయులు అనేక అవమానాలు, ఛీత్కారాలు, దూషణలు ఎదుర్కోవలసిన దుస్థితి దాపురించింది. జిహాద్ ఉగ్రవాద భావజాలాన్ని తలకెక్కించుకున్న ముస్లిం విద్యార్థులు కాఫిర్లు అయిన హిందూ ఉపాధ్యాయులు ముస్లిం సమాజంలో విద్యను బోధించడానికి అనర్హులని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హుకుం జారీ చేసి, అనేకమంది ఉపాధ్యాయుల చేత బలవంతంగా రాజీనామా ఇప్పించారు. కొంతమందిపై భౌతిక దాడులకు దిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతవరకు దాదాపు 70 మంది చేత బలవంతంగా రాజీనామా చేయించారు. అయితే ఈ అంశంపై బంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడు మహమ్మద్ యూనస్ ఈ విషయంపై నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

### తమ దేశాన్ని తామే తగలబెట్టుకుంటూ..

ఇక బంగ్లాదేశ్‌లో సామాన్య హిందువులు, హిందూ ఉద్యోగులు, హిందూ వ్యాపారులు ఆ దేశంలోని ముస్లింల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. రిజర్వేషన్ల సాకుతో షేక్ హసీనా ప్రభుత్వం పైన తిరుగుబాటు చేసి, బలవంతంగా రాజీనామా ఇప్పించి, దేశం నుండి పారిపోయేటట్లు చేసిన బంగ్లాదేశ్ ముస్లిం సమాజం భవిష్యత్తులో అనేక విపత్కర పరిణామాలను చవిచూడక తప్పదు! మత ఉన్మాదంతో తమ దేశాన్ని తామే తగలబెట్టుకుంటున్నారు. 1971లో పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్‌లోని ముస్లింలను ఊచకోత కోసింది. మన దేశ సైనిక సహకారంతో పాకిస్తాన్ కబంధహస్తాల నుండి బంగ్లాదేశీయులు విముక్తిని పొందారు. ఆ కృతజ్ఞత కూడా లేకుండా, హిందువులపై అమానుష దాడులకు ఒడిగట్టడం క్షమార్హం కాదు.

### హిందువుల బలహీనత అదే!

వాస్తవంగా పాకిస్తాన్‌లో దేశ విభజన నాడు 9% హిందువులు ఉండేవారు. నేడు అక్కడ హిందువులు 1.6 శాతం మాత్రమే. ఇక బంగ్లాదేశ్ 1947లో 29 శాతం హిందువులు ఉండేవారు. ప్రస్తుతం వారి సంఖ్య 9.1 శాతం మాత్రమే. దేశం మతం ఆధారంగా విభజింపబడడానికి, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో హిందువులు ఊచకోతలకు గురి కావడానికి ప్రధాన కారణం హిందువులే అని చెప్పాలి. సుసంఘటిత ముస్లిం సమాజం ముందు కులకంపుతో కునారిల్లే అసంఘటిత హిందూ సమాజం సరైన స్థితిలో నిలబడకపోవడం! ఇక లౌకిక వాద ముసుగు వేసుకొని రాజకీయాలు నడిపే హిందూ రాజకీయ నాయకులకు మతం ఆధారంగా దేశ విభజన అధికార ఫలాలు అందుకోవడానికి ఈ పరిస్థితి ఒక సోపానమైంది. ముస్లిం సమాజ మానసిక స్థితిని అంచనా వేయకుండా పాక్, బంగ్లాదేశ్‌లలో సామాన్య హిందువులను మనుగడ, రక్షణ గురించి ఆలోచించకుండా, అక్కడ వదిలి వేసి, తమ పలుకుబడిని ఉపయోగించుకుని, సైన్య సహకారంతో భారతదేశానికి వచ్చి స్థిరపడిపోయారు కుహనా లౌకికవాద హిందూ రాజకీయ నాయకులు. వీరిని హిందువులు తమ నాయకులుగా ఊహించుకోవడమే హిందువులు చేసిన పెద్ద తప్పు!

### మన నాయకుల స్పందన ఏది?

బంగ్లాదేశ్‌లో హిందువులపై అమానుష దాడులు జరుగుతున్నా-లౌకిక వాద హిందూ రాజకీయ నాయకుల్లో కనీస స్పందన లేకపోవడానికి కారణాలను హిందువులే వెతుక్కోవాలి. లౌకికవాదం, సమాన హక్కులు, ప్రజాస్వామ్యం అంటూ సొల్లు కబుర్లు చెప్పే స్వయం ప్రకటిత మేధావుల గొంతులు ఎందుకు మూగబోయాయి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. ఇక చివరగా బంగ్లాదేశ్లో హిందూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దుస్థితిపై భారతదేశంలో ఉపాధ్యాయులు స్పందించకపోవడానికి కారణాలు తెలిసి రావడం లేదు. ఈ విషయంపై స్పందిస్తే-ఆర్థిక ప్రయోజనాలు ఒనగూరే అవకాశం లేదనేమో!

# ఆలస్యంగా జరిగే న్యాయం.. న్యాయమేనా



కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో జరిగిన హేయమైన ఘటన తలుచుకుంటేనే ఒళ్లు గగుర్పాటు వస్తోంది. పోస్టుమార్టం రిపోర్ట్ చూస్తుంటే హృదయం ద్రవించి పోయింది. సగటు మనిషిగా రక్తం మసులుతోంది. ఎందుకీ దారుణం? ఏదీ కారణం? సవతి తల్లి వేధింపులకు గురవుతున్న ఒక బాలిక గాథని సుమోటోగా తీసుకుని పరిష్కారం సూచించిన కోర్టు హత్యాచార ఘటనలను ఎందుకని సుమోటోగా తీసుకోదు? ఘోరం జరిగిపోయిందని ఆయేషా తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే తీర్పురావటానికి నాలుగేళ్లు ఎందుకు పట్టాలి? 'ఆలస్యంగా జరిగే న్యాయం న్యాయమే కాదు' అన్నాడు అంబేద్కర్. కుటుంబ కలహాలను పరిష్కరించడానికి కుటుంబ న్యాయస్థానాలు ఉన్నప్పుడు, మహిళల పట్ల ఇన్ని మారణ హెూమాలు, ఇన్ని దారుణాలు, ఇంత క్రూరంగా జరుగుతున్నప్పుడు వాటిని విచారించి సత్వరమే తీర్పునివ్వడానికి మహిళా న్యాయస్థానాలు ఎందుకు ఉండకూడదు శంషాబాద్‌లో దిశ ఘటన జరిగినప్పుడు ఒంటరి గా నిర్మానుష్య ప్రదేశాల్లో సంచరించడమే కారణమని చాలామంది అన్నారు సరే. మరీ ఈ ఆర్జీకర్ ఘటనలో వైద్యురాలు రోగులకు సేవ చేస్తూ ఆసుపత్రి విధుల్లోనే ఉంది కదా? మరి ఈమె ఎందుకు హత్యాచారానికి గురయింది? ఈ ఘటన నుంచి తేరుకోకముందే మహారాష్ట్రలో నర్సరీ పిల్లలపై అఘాయిత్యం జరిగింది. గత జనవరిలో కర్నూలులో ఒక 60 ఏళ్ల వ్యక్తి తొమ్మిదేళ్ల పాపపై అఘాయిత్యానికి పాల్ప డ్డాడు. కొద్దిరోజుల క్రితం డెహ్రాడూన్‌లో ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు ఒక టీనేజీ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివాహాలై, పిల్లలకు తండ్రు లై, ప్రభుత్వ పరిధిలో పనిచేసే వీళ్లకు మహిళల పట్ల ఏ విధమైన బాధ్యతను కలిగి ఉండాలో తెలియదా? మరి ఎందుకని పాశవికంగా ప్రవర్తించారు

### చట్టం దృష్టిలో అందరూ సమానమేనా?

దిశ ఘటనలోని నిందితులను ఎన్‌కౌంటర్ చేసి కఠినంగా వ్యవహరించిన పోలీసులు.. అసిఫాబాద్ లో జరిగిన లక్ష్మీ విషయంలో ఎందుకని ఉదాసీనంగా వ్యవహరించారు? కారణం.. దిశ ఘటన నగరంలో జరగడం. అందుకే ఇది ఎక్కువ ప్రచారం అయ్యి ప్రజలు నిరసనలు, ర్యాలీలు పెద్ద మొత్తంలో చేయటంతో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేసింది. కాకపోతే విచారణ జరుగుతున్నప్పుడే నిందితులు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఆసిఫాబాద్ ఘటనలో కూడా బాధితురాలు హత్యాచారం వల్ల కిరాతకంగా చంపబడింది. ఇది మారుమూల ప్రాంతంలో జరిగింది. దిశ ఘటనకు స్పందించిన విధంగా లక్ష్మీ విషయంలో ప్రభుత్వం ఎందుకని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయలేదు? ప్రచార వ్యాప్తిని బట్టి, ప్రజల ఒత్తిడిని బట్టి తీసుకునే చర్య వల్ల జరిగే దాన్ని న్యాయం అంటారా? బాధితులకు న్యాయం చేయడానికి అది ప్రాతిపదిక అవుతుందా? చట్టం దృష్టిలో అందరూ సమానమే అన్న నమ్మకం ఉంటోందా? ఇలా ఒక్కో వ్యక్తికి ఒక్కోలా స్పందిస్తుంటే చట్టం అంటే భయ భక్తులు ఏర్పడతాయా

### వీరికి సంస్కారం ఎవరు నేర్పాలి?

పాతికేళ్ల యువకులు నేరం చేస్తే తల్లిదండ్రుల పెంప కం కారణమని అనుకోవచ్చు. కానీ 30 దాటిన వారు, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వాళ్లు, 60 సంవత్సరాలు నిండిన వాళ్లు ఇటువంటి అకృత్యాలకు పాల్పడుతుంటే ఎవరి లోపం అనుకోవాలి? ఏది కారణమనుకోవాలి? మానసికంగా సొంత ఆలోచన కలిగి నిర్ణయాలు తీసుకోగలిగిన వీళ్లకు సమాజంలోని మంచి చెడులను గురించి ఏ తల్లి చెప్పాలి? ఏ తండ్రి నేర్పాలి? ఘటనా స్థలం ఇది అదని కాకుండా ఘోరాలు జరుగుతున్నాయి. ఇటువంటి నేరాలకు తల్లిదండ్రుల పెంపకం కూడా ఒక కారణం. ఎందుకంటే సమాజంలో జరిగే సంఘటనల పట్ల కుటుంబం స్పందించే తీరే పిల్లలమానసిక వైఖరిని ప్రభావితం చేస్తుంది. దానిని బట్టే సంస్కారం ఏర్పడుతుంది. అయితే ఎక్కువ మందిలో పెరుగుతున్న కొద్దీ ఆ భావాలు చుట్టూ ఉన్న సమాజం, సంఘటనల ప్రభావం వల్ల మారిపోతూ ఉంటాయి. ఏతల్లి కూడా బూతు మాటలు నేర్పదు. ఏ తండ్రి కూడా మద్యం అలవాటు చేయడు. ఇవి సమాజం నుంచి ఏర్పడ్డ అలవాట్లే. మరి సమాజంలో ఏది మంచో ఏది చెడో ఎవరు చెప్పాలి?

### ఉపాధ్యాయుడు వేతన జీవిగా మిగిలిపోతే..

బాల్య దశలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల ప్రభావం కూడా ఉంటుంది పిల్లల మీద. తల్లిదండ్రులకు తెలియని, చెప్పలేని ఎన్నో విషయాలు ఉపాధ్యాయుడు బోధించగలడు. అందుకే 'సమాజ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది' అన్నారు కొఠారి. ఐతే ప్రస్తుతం టీచర్లు చదువు మాత్రమే నేర్పగలుగుతున్నారు. ఈ చదువు వల్ల కేవలం జ్ఞానం మాత్రమే వస్తుంది. సంస్కారం క్రమశిక్షణ వల్లనే వస్తుంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు తమ వృత్తికి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోతున్నారు? కారణం క్రమ శిక్షణ తప్పాదని విద్యార్థిని మందలించినందుకు తల్లిదండ్రులే ఉపాధ్యాయునిపై గొడవకు దిగి నానా యాగి చేయడం. ఇలాంటి తల్లిదండ్రులు ఉన్నప్పుడు ఉపాధ్యాయుడు అంటే ఏ విద్యార్థికైనా గౌరవం ఉంటుందా? రోజూ బడికి రావాలి అన్నందుకు బిహార్‌లో ఓ విద్యార్థి టీచర్‌పైకి తుపాకీ గురి పెట్టాడు. ఇట్లాంటి భయానక పరిస్థితులలో ఉపాధ్యాయుడు వేతనజీవి మాత్రమే కాగలడు కానీ గురువు ఎలా అవ్వగలడు? బాల్య దశలో క్రమశిక్షణ ఉంటేనే అది మున్ముందు మంచి వైపు నడిపిస్తుంది. అలాంటి అవకాశం ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ఉందా?

### సత్వరం శిక్ష విధించగలిగితేనే..

దిశ నిందితుల ఎన్‌కౌంటర్ తర్వాత కూడా కొన్ని అకృత్యాలు జరిగాయి కదా వాటి మాటేమిటి? అందుకే హత్యాచారం శిక్షలు అట్లాగే కొనసాగుతూ ఉంటే 'దెబ్బలకు దేవుడైనా భయపడతాడు' అన్నట్లు తక్కువ కాలంలోనే నేరాలను అరికట్టవచ్చు. శిక్షలు లేకపోతే భయం ఎలా ఉంటుంది? ఒక ఇంటి ముందు 'కుక్క ఉన్నది జాగ్రత్త' అని బోర్డు కనబడితే ఆ కుక్క చిన్నదో పెద్దదో తెలియకపోయినా గేటు తెరవక ముందే అప్రమత్తం అవుతాం. భయం వల్ల ఉండే ప్రతిస్పందన అది. అందుకే రాష్ట్రానికి ఒక మహిళా కోర్టు ఏర్పాటయి నిందితులకు సత్వరమే శిక్ష విధించగలిగినప్పుడే ప్రజల్లో చట్టం పట్ల నమ్మకం, గౌరవం, భయం పెరుగుతుంది. అప్పుడు మాత్రమే ఈ ఘోరాలు చూడకుండా ఉండే అవకాశం ఉంటుంది.

# సృజనతోనే చదువులకు వెలుగు



ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధమే విద్య అని నెల్సన్ మండేలా పేర్కొన్నారు. ఈ విద్య ప్రాధాన్యతను వివరించడానికి యునెస్కో నిర్దేశించినదే అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం. భారతదేశం సామాజిక, ఆర్థిక పురోగతికి అక్షరాస్యత కీలకంగా మారింది. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే 80% అక్షరాస్యత ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత సాధనలో చిత్తశుద్ధిగా వ్యవహరించాలి. నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసి ఫలితాలు రాబట్టాలి. నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అందరికీ విద్య చేరువ కావాలంటే ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సృజన శక్తికి పెద్దపీట వేయాలి. సాంకేతికత అందిపుచ్చుకుని ఉపాధ్యాయులకు శిక్షణ అందించాలి. ఉపాధి ఆధారిత ఉన్నత విద్యా కోర్సులను తీసుకురావాలి. అప్పుడే దేశం విజ్ఞాన భాండాగారంగా వెలుగొందే అవకాశం ఉంటుంది.

### బడ్జెట్‌లో విద్యా కేటాయింపులు..

2024-25 రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణాలో విద్యకు కేటాయింపులు చాలా తక్కువనే చెప్పవచ్చు. అక్షరాస్యత పెంపు మందగమనంలో కొనసాగడానికి నిధుల కొరత కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. బడ్జెట్ మొత్తం రూ. 2.91 లక్షల కోట్లు కాగా దీనిలో విద్యకు రూ. 21,292 కోట్లు మాత్రమే కేటాయించారు. మహారాష్ట్రలో రూ. 80,437 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో రూ. 75,165 కోట్లు, రాజస్థాన్‌లో రూ. 49,627 కోట్లు, తమిళనాడులో రూ. 43,799 కోట్లు, పశ్చిమబెంగాల్‌లో రూ. 43,466 కోట్లు కేటాయించడం గమనార్హం. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్.ఎస్.ఓ) విడుదల చేసిన 2023 సంవత్సర లెక్కల ప్రకారం పై రాష్ట్రాలు వరుసగా 84.8%, 73%, 69.7%, 82.9%, 80.5% అక్షరాస్యత రేట్లు సాధించాయి. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత అక్షరాస్యత రేటు మాత్రం 72.8%. బడ్జెట్‌లో విద్యా కేటాయింపులు పెంచడం ద్వారానే రాష్ట్ర అక్షర్యాస్యతలో మిగిలిన గ్యాప్‌ని తొలగించగలం.

### విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని..

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా రూ.1,100 కోట్లతో రాష్ట్రంలోని 25 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, నూతనంగా రాష్ట్రంలో విద్యా కమిషన్ ఏర్పాటు, రాష్ట్రంలోని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో నైతిక విలువల బోధనకు కేరళ తరహా వ్యవస్థ ఏర్పాటుకు సన్నాహాలు, జిల్లా కలెక్టర్లకు తరచు విద్యాసంస్థలు తనిఖీలు చేసేలా ఆదేశాలు, రూ. 5 వేల కోట్లతో 30 కాంప్లెక్స్‌ల్లో 120 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (యంగ్ ఇండియా పేరుతో) భవనాల నిర్మాణం చేపట్టడం వంటి పలు చర్యల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అక్షరాస్యత సాధించిన జిల్లాగా హైదరాబాద్ (83.24%) ఉండగా జోగులాంబ గద్వాల జిల్లా 49.87%తో అతి తక్కువ అక్షరాస్యత సాధించిన జిల్లాగా నిలిచింది. రాష్ట్రంలో గ్రామీణ అక్షరాస్యత 57.30% కాగా పట్టణ అక్షరాస్యత 81.09%. విద్యారంగంలో ఇంకా ఎదురవుతున్న సవాళ్లని వాటి పరిష్కారానికి మనం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తుంది ఈ అక్షరాస్యత దినోత్సవం. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా మంచి నిర్ణయం తీసుకుంటాయని కోరుకుందాం.

## టీటీడీ అన్ని ఆలయాల్లో తిరుపతి లడ్డూలు..
# హైదరాబాద్‌లో ఎక్కడంటే..



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇక నుంచి హైదరాబాద్ నగరంలో కూడా తిరుమల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. భాగ్యనగరంలో భక్తులందరికీ లడ్డూలు అందుబాటులో ఉంచేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఎన్నో ఏళ్లుగా వారానికి ఒకసారి మాత్రమే లభించే తిరుపతి లడ్డూను ఇకపై అన్ని రోజులూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, నిరంజన్ తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భక్తులకు ఇక నుంచి ప్రతిరోజు శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అందించనున్నట్లు తెలిపారు. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భక్తులకు అందుబాటులో ఉంటుంది. ఈ లడ్డూ ప్రసాదం రూ.50కే అందుబాటులో ఉంటుందని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు శని, ఆదివారాల్లో మాత్రమే లడ్డూల విక్రయాలు జరిగేవి. ఇక నుంచి ప్రతిరోజూ భక్తులకు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుంది. ఇక మరోవైపు తిరుమల శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ రుచి, వాసన, నాణ్యత పెరగనుంది. తిరుమల శ్రీవారి భక్తులకు అందించే లడ్డూ ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు టీటీడీ చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. లడ్డూ ప్రసాదాల నాణ్యతపై భక్తుల నుంచి వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు కర్ణాటక ప్రభుత్వ నందిని నెయ్యి వినియోగాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇటీవల తిరుమలలో భక్తులకు నిత్యం మూడున్నర లక్షల లడ్డూలను ప్రసాదంగా అందజేస్తున్న టీటీడీ తాజాగా లడ్డూ ప్రసాదం నాణ్యతను పరిశీలించి ప్రమాణాలు పెంచాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

## యాక్సిడెంట్స్ తగ్గించడానికి కొత్త రూల్స్ తెస్తున్నాం



**హైదరాబాద్, :** ఆదివారం తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరిన్ని సంస్కరణలు తీసుకురాబోతున్నామని తెలిపారు. 1988 కేంద్ర వాహన చట్టానికి. సుప్రీం కోర్టు సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక నిబంధనలు అమల్లోకి రాబోతున్నామని తెలిపారు పొన్నం ప్రభాకర్. ఉద్యోగులలో అసహనం తొలగించడానికి పెండింగ్ సమస్యలు, ప్రమోషన్స్ చేపడతామని తెలిపారు. చట్టాన్ని కఠినం చేస్తూనే.. రవాణా శాఖ ఆదాయాన్ని మరింత పెంచుతామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 6,916 లైసెన్సులు రద్దు చేశామని తెలిపారు పొన్నం. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం తీసుకువస్తున్నామని తెలిపారు. రోడ్ సేఫ్టీ సరి చేస్తూ.. నిబంధనలను కఠినం చేయడానికి ట్రాన్స్ పోర్ట్ విజిలెన్స్ స్ట్రిక్ట్ గా పనిచేస్తుందన్నారు.ు

## ఏపీలో రైతులకు చంద్రబాబు భారీ శుభవార్త.. వారికి రూ.లక్ష



**అమరావతి,:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు, విభజిత ఏపీకి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు నారా చంద్రబాబునాయుడు. గతంలో ఆయన కేవలం అభివృద్ధికే పెద్దపీట వేసేవారు. అయితే ప్రస్తుతం మాత్రం అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నారు. రెండింటినీ సమాంతరంగా అమలు చేస్తానని ప్రకటించారు. దీనికి తగినట్లుగా జూన్ నాలుగోతేదీన కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నారు.


అప్పటి నిబంధనే అమలు

ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం రైతులకు రూపాయి ఖర్చులేకుండా వంద శాతం రాయితీని ఇస్తోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సూక్ష్మ సాగునీటి పథకానికి పెద్దపీట వేస్తుంది. ఈసారికూడా ఆ దిశగానే పయనిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరాంతానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ సాగుకు 67,500 హెక్టార్ల లక్ష్యాన్ని నిర్దేశించింది. 2015-16లో అప్పటి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పాత నిబంధనలనే అమలు చేయనున్నారు. అవే రాయితీలను కొనసాగించనున్నారు. రైతులు తమ పేర్లను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

79,105 హెక్టార్లలో పరికరాలు కావాలని కోరిన రైతులు

అనంతపురం జిల్లాలో 37,500 హెక్టార్లు, శ్రీసత్యసాయి జిల్లాలో 30వేల హెక్టార్లలో సూక్ష్మ సాగునీటి సేద్యాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు అవసరమైన పరికరాలను అప్పగించే బాధ్యతను 26 కంపెనీలకు అప్పజెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. 79,105 హెక్టార్లలో పంట సాగుచేసేందుకు పరికరాలు కావాలని రైతులు కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఐదెకరాల వరకు రూ.లక్ష రాయితీ, ఐదు నుంచి 10 ఎకరాల వరకు 90 శాతం రాయితీ, పది ఎకరాల పైబడినవారికి 50 శాతం రాయితీపై రూ.2 లక్షల చొప్పున ఇస్తారు. సేద్యానికి సంబంధించిన పరికరాలకు సంబంధించి ఐదెకరాల్లోపు 55 శాతం, 12.50 ఎకరాల్లోపు 45 శాతం రాయితీని ప్రభుత్వం అన్నదాతలకు అందజేస్తోంది. త్వరలోనే పరికరాలను అందించనున్నారు.ు

## పీవోకే ప్రజలారా.. భారత్‌లో చేరండి..! రాజ్‌నాథ్ సింగ్



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన భాజపా ప్రచారంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేవాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారిని విదేశీయుల్లా కాకుండా సొంత మనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. "జమ్మూకశ్మీర్‌లో భాజపాకు మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు.. భారత్‌కు వెళ్తామని పీవోకేలోని ప్రజలూ చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పీవోకేను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదేశీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి" అని రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. భాజపా ఉన్నంతవరకు జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్ భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బుల్‌డోజర్ సంస్కృతికి కళ్లెం!



గత కొన్నేళ్లుగా బుల్‌డోజర్లతో చెలరేగుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ చీడను వదల్చడానికి ఏం చేయాలో ప్రతిపాదనలివ్వాలంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించటంతోపాటు వాటి ఆధారంగా దేశవ్యాప్తంగా అమల య్యేలా ప్రామాణిక మార్గదర్శకాలను రూపొందిస్తామని కూడా తెలిపింది. ఎక్కడైనా అడ్డదారులు పనికిరావు. పైగా చట్టబద్ధ పాలనకు ఆ ధోరణులు చేటు తెస్తాయి. కంచే చేను మేసినట్టు పాలకులే తోడేళ్లయితే ఇక సాధారణ పౌరులకు రక్షణ ఎక్కడుంటుంది? దేశంలో ఈ విష సంస్కృతికి బీజం వేసినవారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయన్ను చూసి మొదట మధ్యప్రదేశ్ ప్రభుత్వం, ఆనక రాజస్థాన్‌లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, మహారాష్ట్రలో ఆనాటి శివసేన-కాంగ్రెస్-ఎన్సీపీల కూటమి ప్రభుత్వం ఇష్టానుసారం చెలరేగి అనుమానితులుగా నిందితులుగా ఉన్నవారి ఇళ్లు, దుకాణాలు నేలమట్టం చేశాయి. హైదరాబాద్‌లో నీటి వనరులకు సమీపంలో, డ్రెయినేజిలకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను కూల్చేయటానికి 'హైడ్రా' ఏర్పాటైంది. తెలంగాణలోని ఒకటి రెండు జిల్లాల్లో కూడా అధికారులు కూల్చివేతలు సాగించారు. తమకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చేశారన్న ఫిర్యాదులొచ్చాయి. ఈవీఎం సర్కారుగా అందరితో ఛీకొట్టించు కుంటున్న ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే ప్రభుత్వం అధికారం వచ్చిరాగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కూల్చేయాలని చూసింది. హత్యలు, హత్యాయత్నాలు సరేసరి. తమకు ఓటేయ లేదన్న కక్షతో పేదజనం ఇళ్లపై బుల్‌డోజర్లు నడిపింది. ఈ దుశ్చర్యలో ఒక మాజీ సైనికుడి ఇల్లు సైతం నేలకూలింది. ఏ చట్ట నిబంధనల ప్రకారం ప్రభుత్వాలు ఈ హేయమైన పనులకు పాల్పడు తున్నాయి? హత్యలతోనూ, బుల్‌డోజర్లతోనూ ప్రజానీకంలో భయోత్పాతం సృష్టించి ఎల్లకాలమూ అధికారంలో కొనసాగవచ్చని పాలకులు భావిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని సాగనీయకూడదు. బుల్‌డోజర్ మార్క్ అకృత్యాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఎంత ఆగ్రహం వ్యక్తం చేసిందంటే... 'నిందితులు, అనుమానితులని ముద్రపడిన వారి విషయంలో మాత్రమే కాదు. ఆఖరికి నేరస్తులుగా నిర్ధారణ అయి శిక్షపడినవారి విషయంలో సైతం చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరించి తీరాలి' అని నిర్దేశించింది. చట్టబద్ధ పాలన ఎంతటి గురుతర బాధ్యతో చెప్పడానికి ఇది చాలదా? గోవధ కేసులో నిందితుడనో, అనుమానితుడనో భావించిన వ్యక్తిపై కక్ష తీర్చుకోవటానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటిచోట్ల ఇళ్లు, దుకాణాలూ నేలమట్టం చేసిన సందర్భాలు అనేకానేకం. ఈ పని చేశాక ఆ ఇల్లు లేదా దుకాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిందనో, అక్రమంగా ఆక్రమించుకుని కట్టారనో, ఎప్పుడో నోటీసులు జారీచేశామనో అధికారులు సాకులు చెబుతున్నారు. అధికారుల్లో కొందరు ప్రబుద్ధులు ఏదో ఘనకార్యం చేశామన్నట్టు విందులు కూడా చేసుకుంటు న్నారు. బాధితులు అవతలి మతస్తులైనప్పుడు కొందరు బాగా అయిందనుకుంటున్నారు. ఇది ప్రమాదకరమైన పోకడ. సమాజంలో ప్రతీకారేచ్ఛను పెంచి పోషించే దుశ్చర్య. ఇప్పుడున్న నాగరిక సమాజం ఎన్నో దశలను దాటుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒక వ్యవస్థను ఏర్పర్చుకుంది. తప్పుడు వాగ్దానాలతోనో, కండబలంతోనో, ఈవీఎంలను ఏమార్చటం ద్వారానో అధికారాన్ని కైవసం చేసుకుని కేవలం అయిదేళ్లపాటు అధికారంలో ఉండటానికి వచ్చిన రాజకీయపక్షాలు ఎన్నో అగడ్తలను దాటుకుని వచ్చిన ఒక ప్రజాస్వామిక అమరికను ధ్వంసం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనీయ కూడదు. నిజానికి ఈ విషయంలో ఎంతో ఆలస్యం జరిగింది. ఎవరో న్యాయస్థానానికి ఫిర్యాదు చేయాలని, పిటిషన్ దాఖలయ్యాక నోటీసులు జారీచేసి చర్యలకు ఉపక్రమించవచ్చని అనుకోవటంవల్ల ఇలాంటి దుశ్చర్యలూ, వాటి దుష్పరిణామాలు సాగి పోతున్నాయి. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పోతున్నాయి. న్యాయస్థానాలు మీడియా కథనాలనే పిటిషన్‌లుగా స్వీకరించి ప్రభుత్వాలను దారికి తెచ్చినసందర్భాలున్నాయి. ఆ క్రియాశీలత మళ్లీ అమల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటేఅందరూ న్యాయస్థానాలను ఆశ్రయించలేరు. వారికి ఆ స్తోమత ఉండకపోవచ్చు. కనుకనే న్యాయస్థానాలు తమంత తాము పట్టించుకోక తప్పదు. ప్రామాణికమైన మార్గదర్శకాలు రూపొందించాలన్న సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ణయం హర్షించదగ్గదే. కానీ చర్మం మందం ప్రభుత్వాలు వీటికి తలొగ్గుతాయా? ఆమధ్య ఢిల్లీ హైకోర్టు అక్కడి అధికారులకు చేసిన సూచనలు ఈ సందర్భంగా గమనించదగ్గవి. వేకువజామునగానీ, సాయంసంధ్యా సమయం ముగిశాకగానీ ఎట్టి పరిస్థితుల్లోనూ బుల్‌డోజర్లు ప్రయోగించరాదని తెలిపింది. ముందుగా తగిన నోటీసులిచ్చి ప్రత్యామ్నాయ ఆవాసం చూపించేవరకూ అసలు కూల్చివేతలుండకూడదని చెప్పింది. కానీ ఆ తర్వాత కూడా అధికారులు దారికొచ్చిన దాఖలాలు లేవు. అందువల్లే మార్గదర్శకాలు రూపొందించేటపుడు కేవలం ఎలాంటి నిబంధనలు పాటించాలో చెప్పడం మాత్రమేకాక అసలు కూల గొట్టాల్సినంత ఆవశ్యకత ఎందుకేర్పడిందో నమోదుచేసే ఏర్పాటుండాలి. అధికారులకు జవాబు దారీతనాన్ని నిర్ణయించాలి. ప్రక్రియ సరిగా పాటించని సందర్భాల్లో కోర్టు ధిక్కార నేరంకింద కఠిన చర్యలుంటాయని చెప్పాలి. రాజకీయ కక్షతో, దురుద్దేశాలతో విధ్వంసానికి పూనుకున్న ఉదంతాల్లో వెంటవెంటనే చర్యలుండేలా చూడాలి. అన్నిటికన్నా ముఖ్యం- సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులు, సూచనల స్ఫూర్తి కింది కోర్టులకు సైతం అందాలి. అలా అయినప్పుడే చట్టబద్ధ పాలనకు మార్గం ఏర్పడుతుంది.

## ఈ నెలలో 15కు పైగా పబ్లిక్ ఇష్యూలు
## 2010 నాటి 14 ఏళ్ల రికార్డు బ్రేక్ అయ్యే చాన్స్...
## స్టాక్ మార్కెట్ జోరు నేపథ్యంలో పబ్లిక్ ఆఫర్లు (ఐపీఓ) వెల్లువెత్తుతున్నాయి.

# సెప్టెంబర్ మాసం... ఐపీఓల వర్షం!




సెప్టెంబర్ నెలలో ఇష్యూల వర్షం కురవనుంది. 2010 సెప్టెంబర్‌లో అత్యధికంగా 15 ఐపీఓలతో రికార్డు నమోదైంది. ప్రస్తుతం ప్రైమరీ మార్కెట్లో జోరు చూస్తుంటే ఈ ఏడాది ఆ 14 ఏళ్ల రికార్డు బద్దలయ్యే అవకాశం కనిపిస్తోంది. వరుస ఐపీఓలతో సెప్టెంబర్ నెలలో స్టాక్ మార్కెట్ కళకళలాడనుంది. ఇప్పటికే గాలా ప్రెసిషన్ ఇంజనీరింగ్, బాజార్ స్టయిల్ రిటైల్ ఇష్యూలు పూర్తయ్యాయి. ఇంకా అనేక ఇష్యూలు నిధుల సమీకరణ బాటలో ఉన్నాయి. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్‌తో పాటు నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గరుడా కన్‌స్ట్రక్షన్స్, మన్బా ఫైనాన్స్ సహా అనేక కంపెనీలు పబ్లిక్ ఇష్యూల మోత మోగించనున్నాయి. దీంతో 2010 సెప్టెంబర్ నెల 15 ఐపీఓల రికార్డు తుడిచిపెట్టుకుపోవచ్చనేది మార్కెట్ వర్గాల అంచనా. ఇన్వెస్టర్ల నుంచి పటిష్టమైన డిమాండ్‌కు సెకండరీ మార్కెట్లో నెలకొన్న ఉత్సాహం తోడవడంతో మరిన్ని కంపెనీలు ఐపీఓల బాట పట్టేందుకు దోహదం చేస్తోందని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు చెబుతున్నారు. 'వచ్చే కొన్ని వారాల్లో చాలా కంపెనీలు పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉన్నాయి. ఇటీవలి ఐపీఓలకు బలమైన డిమాండ్‌తో పాటు దేశీయ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి నిధుల ప్రవాహం తగినంతగా ఉండటం కూడా దీనికి ప్రధాన కారణం'. మరోపక్క తాజా ఇష్యూలు లిస్టింగ్‌లోనూ, ఆ తర్వాత కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలు పంచడం మార్కెట్లో మరింత జోష్ నింపుతోంది' అని కోటక్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ ఎండీ వి. జయశంకర్ పేర్కొన్నారు.

### విదేశీ పోర్ట్‌ఫోలియో నిధుల వెల్లువ...

ఈ ఏడాది ఇప్పటిదాకా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) రూ.55,300 కోట్ల నిధులను ఐపీఓల్లో కుమ్మరించారు. మరోపక్క, సెకండరీ మార్కెట్లో రూ.2,700 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. రూ. 6,560 కోట్ల బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ భారీ ఇష్యూ 9న మొదలవుతోంది. దీని ప్రైస్ బ్యాండ్ రూ.66-70. టోలిన్స్ టైర్స్ రూ.230 కోట్ల నిధుల కోసం 9న మార్కెట్ తలుపుతడుతోంది. ఇక పీఎన్ గాడ్గిల్ జ్యువెల్లర్స్ రూ.228-240 ధరల శ్రేణితో ఈ నెల 10న ఐపీఓకు వస్తోంది. గతేడాది సెప్టెంబర్లో వచ్చిన రూ.11,893 కోట్ల విలువైన 14 ఐపీఓలే ఇటీవలి కాలంలో అత్యధికంగా నిలుస్తున్నాయి. 2024 ఆగస్ట్‌లో 10 కంపెనీలు రూ.17,076 కోట్ల నిధులను సమీకరించాయి. 'మెరుగైన వ్యాపారావకాశాల నేపథ్యంలో భారత కార్పొరేట్ సంస్థలు ప్లాంట్ల విస్తరణతో పాటు కంపెనీల కొనుగోళ్ల జోరు పెంచాయి. మరోపక్క, పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల గడువు ఆరు నెలలు మాత్రమే. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్నెల్ల గడువు సెప్టెంబర్‌తో ముగియనుంది. ఈలోపు ఐపీఓ పూర్తి చేయకపోతే, మళ్లీ ఆడిట్ చేయడంతో పాటు ఐపీవో ముసాయిదా దర ఖాస్తు పత్రాలను మా ర్చాల్సి ఉంటుంది. దీనివల్ల ఇష్యూ జాప్యానికి దారితీస్తుంది. అందుకే కంపెనీలు వరుసకడుతున్నాయి' అని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ రవి శంకర్ చెప్పారు.

### ఎగబడుతున్న ఇన్వెస్టర్లు..


లిస్టింగ్‌లో అసాధారణ లాభాలిస్తుండటంతో ఇటీవలి కాలంలో మార్కెట్లోకి ఏ ఐపీఓ వచ్చినా రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడిపోతున్నారు. ఈ నెల 4న ముగిసిన రూ.168 కోట్ల గాలా ప్రెసిషన్ ఇష్యూ 201 రెట్లు అధికంగా సబ్‌స్క్రయిబ్ అయింది. బాజార్ స్టయిల్‌కు 41 రెట్ల స్పందన లభించింది. అంతక్రితం ఎకోస్ మొబిలిటీకి 64 రెట్లు సబ్‌స్క్రిప్షన్ లభించింది. అంతేకాదు, ఇది 32 శాతం ప్రీమియంతో లిస్టయింది కూడా. ప్రీమియర్ ఎనర్జీస్ 87 శాతం, ఓరియంట్ టెక్నాలజీస్ 48 శాతం చొప్పున లిస్టింగ్ లాభాలను పంచాయి. ఆగస్ట్‌లో లిస్టయిన 8 ఐపీఓల సగటు లాభం 36 శాతం కావడం గమనార్హం. మార్కెట్ రికార్డులు, ఐపీఓల వరదతో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఆగస్ట్‌లో 41.4 లక్షల డీమ్యాట్ ఖాతాలు జత కావడంతో మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 17.1 కోట్లకు దూసుకెళ్లింది. ఇది ఆల్‌టైమ్ రికార్డు.

# లోపలికి తొంగిచూడొచ్చు

ఒంట్లో కణాలన్నింటినీ పారదర్శకంగా మార్చేసే ద్రావకాన్ని హీరో కనిపెడతాడు. దాని సాయంతో ఎవరికీ కన్పించకుండా ఎంచక్కా మాయమైపోతాడు. దీని స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సినిమాలు కూడా వచ్చాయి. తాజాగా సైంటిస్టులు అలాంటి ఆవిష్కరణే చేశారు! అది కూడా సాదాసీదా ఫుడ్ కలరింగ్ ఏజెంట్ సాయంతో!! దాని సాయంతో తయారు చేసిన సరికొత్త 'ద్రావకం' చర్మాన్ని పారదర్శకంగా మార్చేస్తోంది. దాంతో ఒంట్లోని అవయవాలన్నింటినీ మామూలు కంటితోనే భేషుగ్గా చూడటం వీలుపడింది. దీన్నిప్పటికే ఎలుకలపై విజయవంతంగా ప్రయోగించి చూశారు. ఈ ప్రయోగం మనుషులపైనా విజయవంతమైతే బయో జీవ రసాయన, వైద్య పరిశోధన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టగలదని భావిస్తున్నారు...

### ఇలా సాధించారు...

టార్ట్రాజైన్ అనే మామూలు పసుపు రంగు ఫుడ్ కలరింగ్ ఏజెంట్‌ను నీళ్లలో కలపడం ద్వారా చర్మాన్ని మాయం చేసే ద్రావకాన్ని సైంటిస్టులు తయారు చేశారు. ఈ మేజిక్‌ను సాధించేందుకు ఆప్టిక్ రంగ పరిజ్ఞానాన్ని వాడుకున్నారు. పసుపు రంగు కలరింగ్ ఏజెంట్‌లోని అణువులు మామూలుగానైతే కాంతిని విపరీతంగా శోషించుకుంటాయి. ముఖ్యంగా నీలి, అతినీల లోహిత కాంతిని తమగుండా వెళ్లనీయవు. కానీ దాన్ని నీటితో కలిపిన మీదట వచ్చే ద్రావకం పూర్తిగా పారదర్శక ధర్మాలను కలిగి ఉంటుంది. దాన్ని చర్మంపై రుద్దితే దాని కణజాలాలకు కాంతి పరావర్తక సామర్థ్యం లోపిస్తుంది. దాంతో ద్రావకం లోపలికి ఇంకుతూనే చర్మం కన్పించకుండా పోతుంది! మరోలా చెప్పాలంటే 'మాయమవుతుంది'. ఈ ద్రావకాన్ని తొలుత కోడి మాంసంపై రుద్దారు. ఫలితం సంతృప్తికరంగా అన్పించాక ప్రయోగాత్మకంగా ఒక ఎలుకపై పరీక్షించి చూశారు. దాని తల, పొట్టపై ఉన్న చర్మం మీద ద్రావకాన్ని పూశారు. దాంతో ఆయా భాగాల్లో చర్మం తాత్కాలికంగా పారదర్శకంగా మారిపోయింది. ఫలితంగా తల, పొట్ట లోపలి




అవయవాలు స్పష్టంగా కన్పించాయి. ద్రావకాన్ని కడిగేసిన మీదట చర్మం ఎప్పట్లాగే కన్పించింది. పైగా ఈ ప్రక్రియలో ఎలుకకు ఎలాంటి హానీ కలగలేదు.

### రక్తనాళాలన్నీ కన్పించాయి

ఎలుకల తలపై ద్రావకం రుద్దిన మీదట మెదడు ఉపరితలం మీది రక్తనాళాలు మామూలు కంటికే స్పష్టంగా కన్పించాయి. అలాగే పొట్ట భాగంలోని అవయవాలు కూడా. "మౌలిక భౌతిక శాస్త్ర నియమాలు తెలిసినవారికి ఇదేమీ పెద్ద ఆశ్చర్యం కలిగించదు. కానీ ఇతరులకు మాత్రం అచ్చం అద్భుతంగానే తోస్తుంది" అని అధ్యయన సారథి, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జిహావో యూ అన్నారు. "పొట్టపై ఈ ద్రావకాన్ని రుద్దితే చాలు. పొద్దుటినుంచీ ఏమేం తిన్నదీ స్పష్టంగా కన్పిస్తుంది. చూడటానికి చాలా సింపులే గానీ, ఈ పద్ధతి చాలా ఎఫెక్టివ్" అని వివరించారు. అయితే దీన్నింకా మనుషులపై ప్రయోగించాల్సి ఉందని ఆయన చెప్పుకొచ్చారు.

### లాభాలెన్నో...

మనుషులపై గనక ఈ ప్రక్రియ విజయవంతమైతే వైద్యపరంగా ఎనలేని లాభాలుంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. రక్తం శాంపిళ్ల సేకరణ, రోగి ఒంట్లోకి అవసరమైన ఫ్లూయిడ్స్ ఎక్కించడం వంటివి మరింత సులభతరం అవుతాయి. ముఖ్యంగా రక్తనాళాలు దొరకడం కష్టంగా మారే వృద్ధులకు ఇది వరప్రసాదమే కాగలదు. చర్మ క్యాన్సర్ వంటివాటిని తొలి దశలోనే గుర్తించడం సులువవుతుంది. ఫొటోడైనమిక్, ఫొటోథర్మల్ థెరపీల వంటి కణజాల చికిత్సల్లోనూ ఇది దోహదకారిగా మారుతుంది. లేజర్ ఆధారిత టాటూల నిర్మూలన మరింత సులువవుతుంది.

### కొన్నిపద్ధతులున్నా

కణజాలాలను పారదర్శకంగా మార్చేందుకు ప్రస్తుతం పలు ద్రావకాలు అందుబాటులో ఉన్నా అవి ఇంత ప్రభావవంతమైనవి కావు. పైగా పలు డీహైడ్రేషన్, వాపులతో పాటు కణజాల నిర్మాణంలోనే మార్పుల వంటి సైడ్ ఎఫెక్టులకు దారి తీస్తాయి. టార్ట్రాజైన్ ద్రావకంతో ఈ సమస్యలేవీ తలెత్తలేదు. అయితే టార్ట్రాజైన్ మనుషులకు హానికరమంటూ తినుబండారాల్లో దీని వాడకాన్ని అమెరికాలో పలువురు కోర్టుల్లో సవాలు చేశారు. దీన్ని చిప్స్, ఐస్‌క్రీముల్లో వాడతారు. కొసమెరుపు: ఇన్విజిబుల్ మ్యాన్ నవల్లో మాదిరిగా మనిషిని పూర్తిగా మాయం చేయడం ఇప్పుడప్పట్లో సాధ్యపడేలా లేదు. ఎందుకంటే టార్ట్రాజైన్ ద్రావకం ఎముకలను పారదర్శకంగా మార్చలేదట.

## జీహెచ్ఎంసీ పరిధిలో ఇళ్ల స్థలాలు కొనేవారికి హైడ్రా కీలక సూచన



**హైదరాబాద్, :** హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం హైడ్రా సంచలనంగా మారింది. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతోంది. ముఖ్యంగా అక్రమార్కులకు దడా పుట్టిస్తోంది. దీంతో తమ జిల్లాల్లో కూడా హైడ్రా వంటి సంస్థలను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. ఇటీవల మహబూబాబాద్ పర్యటనలో జిల్లాల్లో కూడా హైడ్రా వంటి సంస్థలను వ్యవస్థీకరిస్తామని వెల్లడించారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే హైడ్రా కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ క్రేజ్ తెచ్చుకున్నారు. ఇక ఇప్పటికే నిర్మించినటువంటి ఇళ్లను కూల్చివేయబోమని ప్రకటించారు హైడ్రా కమిషనర్. దీనికి సంబంధించి తాజాగా కీలక ప్రకటన విడుదల చేశారు. నివాసముంటున్న గృహాలను కూల్చబోమని.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో ఉన్న కొత్త నిర్మాణాలు మాత్రమే కూల్చుతామని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు కొనాలనుకునేవారికి కీలక సూచనలు చేశారు రంగనాథ్. ప్రజలు, చెరువులు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఇండ్లను, ఇళ్ల స్థలాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. "గతంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనమే పెంచుకోవాలి" "గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్‌కు నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఏ వర్గంలో అయినా కొందరు చేసే పని వల్లనే ఇబ్బంది కలుగుతోంది. గతంలో సచివాలయానికి వెళ్లేందుకు మాకే అనుమతి లేదు. కొంత మందికి పాస్‌లు ఇచ్చి లోపలికి రప్పించి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉంది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించిన సీఎం చంద్రబాబు



**అమరావతి,:** విజయవాడను వర్షం వీడడం లేదు. శనివారం కొన్ని గంటల పాటు విజయవాడలో భారీ వర్షం కురిసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది. అలాగే ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణ బేసిన్ లోని ప్రాజెక్టులలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజ్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతూ ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రకాశం బ్యారేజ్ 65 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 3.2 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి పెద్ద ఎత్తున నీరు దిగువకు విడుదల చేస్తుండడంతో పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ప్రకాశం బ్యారేజీకి వరద పెరుగుతూ ఉండడంతో గేట్లను పరిశీలించారు సీఎం చంద్రబాబు నాయుడు. గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడుతో మాట్లాడారు చంద్రబాబు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. డ్యాం భద్రతకు తీసుకోవలసిన చర్యలు చేపట్టాలని కన్నయ్య నాయుడుకి సూచించారు సీఎం. ఇక రానున్న రెండు రోజులలో గేట్ల వద్ద చిక్కుకున్న బోట్లను తొలగిస్తామని, అయితే అది కష్టంతో కూడుకున్నది అని కన్నయ్య నాయుడు వివరించారు.

## ఓ వైపు కాంగ్రెస్‌తో పొత్తంటూనే.. పక్క చూపులు చూస్తున్న కేజ్రీవాల్



హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ఆయా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. పట్టు విడుపులు లేకుండా పొత్తులు పెట్టుకునేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే తాము కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమేనంటూ సంకేతాలిచ్చిన ఆప్ అధినేత, సీఎం కేజ్రీవాల్ పక్క చూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం..అక్టోబర్ 5న జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్.. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. కానీ కలయత్,కురుక్షేత్ర అసెంబ్లీ స్థానాలు తమకే కావాలని చర్చలు జరుతుంది. ఓవైపు ఆప్ పొత్తు చర్చలు జరుపుతూనే కాంగ్రెస్, బీజేపీ రెబల్ అభ్యర్థులకు గాలం వేసే పనిలో పడింది. ఏ పార్టీతో పొత్తు లేదనుకుంటే రెబల్ అభ్యర్థులను తమ పార్టీలోకి చేర్చుకుని అసెంబ్లీ స్థానాల్ని ఖరారు చేయనుంది.

రంగంలోకి రాఘవ్ చద్దా


ఇది లావుండగా,ఆప్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా ఆదివారం మాట్లాడుతూ..పార్టీల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, చర్చలు సఫలం అవుతాయనే నమ్మకంతో ఉన్నామని చెప్పారు.హర్యానా ప్రజల సంక్షేమం కోసం రెండు జాతీయ పార్టీలు కూటమిగా ఏర్పడితే గెలుపు తథ్యమన్నారు. పొత్తు విషయమై కాంగ్రెస్‌తో రాఘవ్ చద్దా చర్చలు జరుపుతున్నారు. కాగా, హర్యానాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

90 స్థానాల్లో పోటీ చేస్తాం

ఇక చర్చలపై ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ.. ఆప్ మొత్తం 90 స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంది. కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు.క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలంగా ఉందని చెప్పారు.

## కేసీఆర్ మోచేతి నీళ్లు తాగి నాడు మౌనం..

### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



ఉపాధ్యాయులు తలచుకుంటే విద్యార్థుల తలరాతలే కాదు.. ప్రభుత్వాలు సైతం కూలిపోతాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. గతంలో టీచర్లతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేకపోయిందన్నారు. తెలంగాణ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటివారంలో జీతాలు పడుతున్నాయంటే అది బీజేపీ చేసిన పోరాట ఫలితమేనన్నారు. ఇవాళ కరీంనగర్ లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గురు వందనం కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెం.317తో చెట్టుకొకరినీ, పుట్టకొకరినీ చేస్తే.. మీకోసం పోరాడి తాను జైలుకు కూడా వెళ్లానని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడి, అత్యధిక కేసులు ఉన్న ఎంపీని తానేని తనపై 109 కేసులున్నాయని వెల్లడించారు. కేసీఆర్ అరాచక పాలనకు భయపడి గతంలో ఉపాధ్యాయ సంఘాలు సైతం మౌన పాత్ర పోషించాయన్నారు. ఆనాడు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు కేసీఆర్ మోచేతి నీళ్లు తాగి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే.. డీఏలు, ప్రమోషన్లు ఆగేవి కాదన్నారు.

# జీవితం ప్రశ్న కాకూడదు!



పశువుల్ని రక్షించే పేరుతో మనుషుల్ని మృగాలుగా మారుస్తున్నారా? హర్యానా ముఖ్యమంత్రి తీరు చూస్తే అవుననే చెబుతోంది. 'సెంటిమెంట్లు దెబ్బతింటే, ఎవరినైనా ఎలా ఆపగలం' అంటున్నారాయన! 'గోరక్షక' ముఠాల చేతిలో అమాయకుడైన ఆర్యన్మిశ్రా దారుణ హత్యోదంతంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ స్పందన ఇది. ఈ ఘటన పట్ల వెల్లువెత్తుతున్న విమర్శలకు సమాధానంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు వారి బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తున్నాయి. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలనే సవాలు చేస్తున్న ఈ గోదాడుల పట్ల పాలకవర్గాల ఉదాసీనతకు పరాకాష్టగా నిలుస్తున్నాయి. దశాబ్దకాలంగా ఈ దేశంలో ఇలాంటి హింస సర్వసాధా రణమైపోయిందంటే అందుకు కారణం ఈ భావజాలమే కదూ! పన్నెండో తరగతి చదువుతున్న ఆర్యన్మిశ్రా ఓ పందొమ్మిదేళ్ల పిల్లాడు. తన మిత్రులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా.. గోమాంసం రవాణా చేస్తున్నాడన్న అనుమానంతో హర్యానాలోని ఫరీదాబాద్ సమీపంలో ముప్పయి కిలోమీటర్లు వెంటాడి వేటాడి మరీ కాల్చి చంపారు. ఈ దేశంలో ఆవులకన్న రక్షణ మనుషులకు లేకుండా పోయింది. గోరక్షణ పేరుతో ఓ అమాయకుడైన పసివాడిని పొట్టనబెట్టుకున్నారు. ఇప్పుడా ఆర్యన్ బ్రాహ్మణ బాలుడని తెలిసి బాధపడుతున్నారట! అంటే అతను ఏ ముస్లిమో, క్రిస్టియనో అయితే పర్వాలేదా!! హర్యానా ముఖ్యమంత్రి 'సెంటిమెంట్' వ్యాఖ్యల 'అంతస్సారం' ఇదేనా? అని సీపీఐ(ఎం)నేత బృందాకారత్ ప్రశ్నిస్తున్నారు. ఏలినవారి ఈ భావజాలమే ఆర్యన్ మిశ్రా హత్యకు దారితీసిందని మృతుని కుటుంబం సైతం ఆమెతో గొంతుకలపడం గమనార్హం. గురువారం ఫరీదాబాద్లోని ఆర్యన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బృందా మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతినిధులెవరూ బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు రాకపోవడాన్ని ఎత్తిచూపారు. బీజేపీ ప్రభుత్వం దీనికి మూల్యం చెల్లించేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిం చారు. గోవు పేరుతో జరుగుతున్న హత్యలపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్షాల మౌనాన్ని నిలదీశారు. మరోవైపు బాధిత కుటుంబం సైతం 'హర్యానా ప్రభుత్వం తమ కుమారుడికి న్యాయం చేస్తుందన్న ఆశ లేదు. ప్రభుత్వం నిందితుడి వెంటే ఉంది. మేము ఒంటరిగా ఉన్నాం' అని బృందా ముందు ఆవేదన చెందడం వారి నిస్సహాయ స్థితికి అద్దం పడుతోంది. 'నిందితుడు మంచివాడని, పొరపాటున తప్పు చేశాడని, మీరు మౌనంగా ఉండాలని' పోలీసులు తనతో చెప్పారని ఆర్యన్ తండ్రి సియానంద్ మిశ్రా బృంద ముందు తన గోడును వెల్లడించాడు. ఈ నేపథ్యంలో వారికి పూర్తి న్యాయ సహాయం అందించేందుకు బృందాకారత్ ముందుకు రావడం అభినందనీయం. సియానంద్ వేదన విన్నవారెవరికైనా గుండె తరుక్కుపోతుంది. ఆలోచింపజేస్తుంది 'నా కొడుకు హిందువు. ఆయన అయోధ్యకు నడిచాడు. ఢిల్లీ జామా మసీదులో జరిగిన ఈద్ విందులోనూ పాల్గొన్నాడు. అక్కడ తన ముస్లిం స్నేహితులతో కలిసి భోజనం చేశాడు. వాళ్లిచ్చిన ఖర్జూరాలు, జీడిపప్పు ఇంటికి తెచ్చేవాడు. మా పూజా ప్రసాదాలనూ అంతే ప్రేమతో వారికి పంచేవాడు. అలా అన్నదమ్ముల్లా కలిసి బతికేవారిలో ఆవు పేరుతో విద్వేషాలనెందుకు రేపుతున్నారు? ఆవు పేరుతో మనిషిని చంపే క్రూరత్వం ఏ ప్రయోజనాల కోసం? ఆర్యన్ ముస్లిం అని అనుకున్నామని, అతను బ్రాహ్మణుడని తమకు తెలియదని నిందితులం టున్నారు. అంటే ముస్లింలయితే చంపడమేనా? అసలు వారికి మనుషులను చంపే స్వేచ్ఛ ఎవరిచ్చారు?' అంటూ ఆయన గుండెను గొంతులోకి తెచ్చుకుని నిలదీస్తున్నారు. ఎవరు ఏమి తినాలో నిర్ణయించే హక్కు వీరికెక్కడిదని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలు వృథాకాకూడదు. మస్తిష్కాల్లో విద్వేషాన్ని నింపుకొని, ధర్మం పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న ఈ స్వయంప్రకటిత గోరక్షక ముఠాలతో దేశానికి మహా ప్రమాదమని హెచ్చరిస్తున్న ఈ ప్రశ్నలు సమాధానాలు లేనివిగా మిగిలిపోకూడదు. ఈ మతపరమైన అసహనాలు, మనిషిని మనిషిని విడదీసే కరూర పరిహాసాలు ఇలాగే కొనసాగుతుంటే.. మనమింకా సంజాయిషీలమో, సముదాయింపులమో కాకూడదు. సమాధానాలం కావాలి. లేదంటే నిత్యం విభజన గోడల మధ్య, భయాల నీడల మధ్య జీవితాలే ప్రశ్నార్థకమవుతాయి.

# మానసిక ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం



మానసిక ఆరోగ్యం అనేది చాలా కాలంగా పౌర సమాజం విస్మరిస్తున్న నిశ్శబ్ద సంక్షోభం. పని ప్రాంతంలో మెంటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ కోషెంట్ అనేది ఉండాలి. 2023 నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే ప్రకారం కార్పొరేట్ భారతదేశంలో 42 శాతం నిరాశ లేదా ఆందోళన రుగ్మతలతో బాధ పడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. డిప్రెషన్‌తో బాధపడుతున్న ముగ్గురిలో ఇద్దరు ఇప్పటికీ పనిలో లేదా కొత్త ఉద్యోగాల కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పది మందిలో ఒకరికి మాత్రమే ఎంప్లాయీ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. భారత దేశంలో కేవలం వెయ్యికి పైగా నమోదిత కార్పొరేట్ సంస్థలలో నిర్మాణాత్మక ఎంప్లాయీస్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఈ సర్వే ప్రకారం మన శ్రామిక శక్తిలో దాదాపు సగం మంది మానసిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. పురుషుల కంటే స్త్రీలు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని శాస్త్రీయ పద్ధతిలో అర్థం చేసుకోవాలి. కార్యాలయంలో మానసిక ఆరోగ్యానికి కారణమయ్యే అంశాలు గుర్తించాలి. నిమ్ హన్స్ 2022-23 సర్వే ప్రకారం, దాదాపు 18 శాతం భారతీయ పెద్దలు ఏదో ఒక రకమైన మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. దీని ప్రకారం దేశంలో 21 కోట్ల కంటే ఎక్కువ మంది ఈ సమస్యలతో బాధ పడుతున్నారు. కొద్దిమందికి మాత్రమే అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. భారతదేశంలోని 80 శాతం పైగా ప్రభుత్వ ఆసుపత్రులకు మానసిక వైద్యులు లేరు. చాలా మంది భారతీయ మానసిక వైద్యులు మెరుగైన అవకాశాల కోసం విదేశాలకు వెళ్లేందుకు మొగ్గు చూపడం ఇందుకుగల ప్రధాన కారణాలలో ఒకటి. 145 కోట్ల కంటే ఎక్కువ జనాభా ఉన్న దేశంలో కేవలం 9,000 కంటే తక్కువ మంది మానసిక వైద్యులు ఉన్నారు. మానసిక అనారోగ్యం భారతదేశంలో ఎక్కువగా నిషిద్ధ అంశంగా కొనసాగుతోంది. మానసిక వికలాంగత అంటే బుద్ధి మాంద్యతే కాకుండా ఇతర మానసిక అస్వస్తత కూడా. బుద్ధిమాంద్యం అంటే ఒక వ్యక్తి మానసికంగా అసంపూర్తిగా ఎదగడం లేదా ఎదుగుదల ఆగిపోవడంతో ప్రత్యేకంగా అతి తక్కువ తెలివితేటలు కలిగి ఉండటం. ఒక వ్యక్తి 40 శాతానికి పైన వైకల్యం కలిగి ఉన్నట్లుగా మెడికల్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడం. మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్ణీత సమయాల్లో జిల్లా వైద్యశాలలో సమావేశమై సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తుంది. ప్రతి జిల్లాలో ప్రభుత్వ పథకాలను అమలుపరిచే నిమిత్తం సహాయ సంచాలకుల కార్యాలయం పనిచేస్తుంది. భారతీయులు కొంత వరకు మానసిక రుగ్మతలతో బాధ పడుతున్నారని డబ్ల్యు.హెచ్.ఓ అంచనా వేసింది. ఈ సంవత్సరం చివరి నాటికి భారతదేశంలో సుమారు 20 శాతం మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని అంచనా. ప్రపంచ ఆరోగ్య లెక్కలను చూస్తే 5.6 కోట్ల భారతీయులు నిరాశతో బాధపడుతున్నారు. 3.8 కోట్ల మంది భారతీయులు ఆందోళన రుగ్మతలతో బాధపడుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఆరోగ్యం, సామాజిక, మానవ హక్కులు, ఆర్థిక పరిణామాలపై మానసిక రుగ్మతల భారం పెరుగుతూనే ఉంది. పురుషుల కంటే ఎక్కువ మంది మహిళలు దీని బారిన పడుతున్నారు. నిరాశ, నిస్పృహ, బాధ, ఆనందం కోల్పోవడం, ఆత్మ విశ్వాసం కోల్పోవడం, నిద్ర లేమి, ఆకలి, అలసట, ఏకాగ్రత లేకపోవడం వంటివి ఈ మానసిక రుగ్మతలు కారణాలు. నిరాశ (డిప్రెషన్), బైపోలార్ డిజార్డర్, మనోవైకల్యం (స్కిజోఫ్రెనియా), సైకోసెస్, చిత్తవైకల్యం, ఆటిజం వంటివి మానసిక రుగ్మతలు. నిరాశ, నిస్పృహ వంటి వాటికి ఆరోగ్య పరంగా, సామాజికంగా బయట పడటానికి ప్రజలకు అవకాశం ఉన్నది. మానసిక ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక 2020-2023 ప్రజలందరికీ ఆరోగ్యాన్ని సాధించడంలో పూర్తిగా విఫలమైంది. మానసిక రుగ్మతలతో బాధపడుతూ నిరాశ్రయులుగా ఎవరైనా కనపడితే మనోబంధు దృష్టికి తీసుకు రావాలి. స్థానిక అధికారులు, ది వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీసు సిబ్బంసమన్వయంతో వారిని ఆస్పత్రిలో చేర్పించి స్వస్థత చేకూరిన తర్వాత వారి కుటుంబాలకు చేరుస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరాశ్రయులుగా సంచరించే ఒక్క మానసిక రోగి కూడా లేకుండా అందరినీ ఆసుపత్రి లేదా షెల్టర్ హోమ్‌లో చేర్పించే కార్యక్రమంలో పౌర సమాజం భాగస్వామ్యం కావాలి. ఈ యజ్ఞంలో స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద సేవకులు, నిర్వాసితుల సంక్షేమ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

# సోషలిజం పట్ల ఆస్ట్రేలియా యువత సానుకూలత!



అక్కడేమీ ప్రభావితం చేసే విధంగా కమ్యూనిస్టు పార్టీ లేదు, పురోగామి ఉద్యమాలూ లేవు. వాటి పట్ల వ్యతిరేకత ఉన్న పాలకవర్గం, మీడియాదే ఆధిపత్యం. కమ్యూనిస్టులు కూడా కొన్ని పత్రికలు, వెబ్‌సైట్లు నడుపుతున్నప్పటికీ వాటి ప్రభావం పరిమితమే. అయినా ఆస్ట్రేలియాలో యువత సోషలిజం పట్ల సానుకూలత చూపుతున్నట్లు తాజా సర్వే వెల్లడించింది. అభివృద్ధి చెందినట్లు చెబుతున్న దేశాలన్నింటా జనం ప్రత్యేకించి యువత పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల విముఖత చూపుతున్నారు. 2024 జూన్ 24న 'యుగవ్' అనే సంస్థ ఆస్ట్రేలియాలో జరిపిన సర్వేలో 18-24 ఏళ్ల మధ్య యువతలో 53 శాతం మంది సోషలిజం పట్ల సానుకూలత చూపగా తటస్థంగా 25 శాతం, పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలత వెల్లడించిన వారు 22 శాతం ఉన్నట్లు తేలింది. అదే మొత్తం అన్ని వయసుల వారిలో అలాంటి అభిప్రాయాలు వెల్లడించిన వారు 27-42-31 శాతాల చొప్పున ఉన్నారు. 2019 అక్టోబరులో 'యుగవ్' ప్రశ్నలకు 28 శాతం మంది ఆస్ట్రేలియన్లు తమకు సోషలిజం అంటే ఏమిటో తెలియదని చెప్పగా 13 శాతం మంది ఆ వ్యవస్థ కలుపుగోలుతనంతో ఉంటుందని చెప్పారు. సోషలిజాన్ని నిర్వచించమని అడిగిన ప్రశ్నకు అమెరికా యువత 60 శాతం మంది సరైన సమాధానం చెప్పగా ఆస్ట్రేలియన్లు 30 శాతమే ఉన్నారు. అలాంటి యువత 2024లో 53 శాతం మంది సానుకూలత చూపటాన్ని గమనించాలి. దీని అర్థం వారందరికీ సోషలిజం అంటే పూర్తిగా తెలిసిందని కాదు. సోషలిజం అంటేనే అణచివేత అని భావించిన స్థితి నుంచి బయటపడి "సోషలిజం" తాము జీవిస్తున్న పెట్టుబడిదారీ వ్యవస్థ కంటే మెరుగ్గా ఉంటుందనే అభిప్రాయం ఏర్పరుచుకోవటాన్ని ఇక్కడ గమనించాల్సిన, ఆహ్వానించాల్సిన అంశంగా చూడాలి. వీరి శాతం ఏటేటా పెరుగుతున్నది. 'యుగవ్' 2019 అక్టోబరులో "కమ్యూనిజం బాధితులు" పేరుతో ఏర్పడిన ఒక సంస్థ తరఫున అమెరికా, ఆస్ట్రేలియాల్లో సర్వే చేసింది. యువతలో సోషలిజం అంటే సమ్మతి లేదా ఆదరణ పెరుగుతున్నదని ఆ సర్వేలో తేలినట్లు ప్రకటించింది. ఇదంతా ఎప్పుడు? సోషలిజంలో అణచివేస్తారు, భావ ప్రకటన స్వేచ్ఛ ఉండదు, భవిష్యత్ లేదు, అది విఫలమైంది అని ప్రచారం పెద్ద ఎత్తున జరుపుతున్న తరుణంలోనే అన్నది గమనించాలి. ప్రచ్ఛన్న యుద్ధం పేరుతో కమ్యూనిస్టు వ్యతిరేకతను పెద్ద ఎత్తున రెచ్చగొట్టిన పరిణామాలను చూసిన పాత తరం వారిలో ఉన్న వ్యతిరేక భావం యువతరంలో లేదని ఆ సర్వేలో తేలింది.ఇప్పుడు కమ్యూనిజానికి వ్యతిరేకంగా తక్కువ ప్రచారం జరుగుతోందా? కానే కాదు, ఏ మాత్రం తగ్గలేదు. తాజా సర్వే జరిగిన నేపథ్యాన్ని చూస్తే అనేక దేశాల్లో యువత సోషలిజం గురించి అధ్యయనం చేయటంతో పాటు నయా ఫాసిస్టు, మితవాద శక్తులు తమ సమస్యలకు పరిష్కారం చూపగలవేమో అన్న భ్రమలతో అటువైపు కూడా మొగ్గుతున్నారు. ఫ్రాన్సులో, తాజాగా జర్మనీలోని తూర్పు ప్రాంతంలో జరిగిన ఒక రాష్ట్ర ఎన్నికల్లో పచ్చి మితవాదులు పెద్ద పార్టీగా అవతరించారు. జీవన ఖర్చు పెరగటం, గృహ సంక్షోభం ఆస్ట్రేలియన్ యువతను సోషలిజం గురించి ఆలోచింప చేస్తున్నదని తేలింది. జనాభాలో 18-34 ఏళ్ల వయస్సు వారిలో 41 శాతం మంది సోషలిజాన్ని సమర్థించగా, 35కు పైబడిన వారిలో 21 శాతం మంది ఉన్నారు. అదే వయసులో ఉన్నవారు పెట్టుబడిదారీ విధానాన్ని 34 శాతమే సమర్థించినట్లు విశ్లేషణలో తేలింది. యువత సోషలిజం వైపు ఎందుకు మొగ్గుతున్నారన్న ప్రశ్నకు యుగవ్ డైరెక్టర్ పాల్ స్మిత్ మాట్లాడుతూ యువతరం ఎంతో భిన్నమైన ఆర్థిక పరిస్థితిని చవిచూస్తున్నారని, 2008 ద్రవ్య సంక్షోభం తరువాత శ్రామికశక్తిలో చేరిన యువత అసంతృప్తికి లోనై సోషలిజం వైపు మొగ్గుతున్నట్లు చెప్పాడు. పెద్ద తరాలు మంచివేతనాలతో కూడిన జీవితాలను గడపగా యువతకు అలాంటి హామీ లేదని, విద్య, గృహాలకు ఎక్కువగా చెల్లిస్తున్నారని అన్నాడు. ఒక స్థిరమైన ఉపాధి లేకపోవటం, తాత్కాలిక పనివారిని తీసుకొనే వాతావరణం ఎక్కువగా ఉండటంతో వారసత్వంగా వచ్చినవి ఉంటే తప్ప అద్దె ఇళ్లలో నివసించలేని స్థితి ఏర్పడింది. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. గాజా వంటి చోట్ల జరుగుతున్న దారుణాలను సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నవారు పెట్టుబడిదారీ విధానం యుద్ధాలను ప్రోత్సహించటం ఎందుకని ప్రశ్నలు సంధించటం పెరిగింది. ఆస్ట్రేలియాలో పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు 64 శాతం మంది సోషలిజాన్ని అభిమానించగా, లేబర్ పార్టీ 31, సంకీర్ణ కూటమి మద్దతుదార్లలో కేవలం 12 శాతమే ఉన్నారు. కార్పొరేట్ల లాభాల కంటే జనం ప్రయోజనాలు, భూగోళాన్ని పరిరక్షించాలని కోరుకొనే వారు పెరుగుతున్నారు. యువతలో ఎందుకీ మార్పు? కమ్యూనిజం విఫలమైందని ప్రచారం జరిగిన చోటే పెట్టుబడిదారీ విఫలమైందని ఆ విధాన గట్టి సమర్థకుడైన థామస్ పికెట్టి వంటి వారు సాధికారికంగా స్పష్టం చేసిన తరువాత యువత ఆలోచించకుండా ఎలా ఉంటుంది? సోషలిస్టు చైనా, వియత్నాం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులనే నిత్యం వాడుతున్నపుడు ఆ వస్తువులను మన దేశంలో ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నాం అని ఎక్కడికక్కడ యువత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు లేరు. 1995-2010 మధ్య జన్మించిన వారిని జడ్ తరం అని పిలుస్తున్నారు. వీరిని సోషలిజం (ఆకర్షిస్తున్నదని) కవ్విస్తున్నదని కొందరు వర్ణించారు. ముఖ్యంగా అమెరికాలో ఈ ధోరణి కనిపిస్తోంది. అనేక మంది మేం సోషలిస్టులం అంటూ గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒకవైపు అమెరికాలో కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం ఇప్పటికీ పెద్ద ఎత్తున కొనసాగుతూనే ఉంది. అయితే అక్కడ దిగజారుతున్న ఆర్థిక పరిస్థితులు యువతను ఆలోచింపచేస్తున్నాయి. కమ్యూనిజం, సోషలిజం గురించి వక్రీకరణలు కొనసాగుతున్నప్పటికీ టీచర్లు బోధిస్తున్న అంశాలలో డెన్మార్క్, నార్వే వంటి చోట్ల స్కాండినేవియన్ సోషలిజం గురించి చెబుతున్న అంశాలు వారిని ఆకర్షిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. అమెరికా కంటే అక్కడి పరిస్థితి మెరుగ్గా ఉన్నందున అలాంటి సోషలిజాన్ని ఎందుకు అమలు చేయకూడదనే ప్రశ్నకు సరైన సమాధానం వారికి దొరకటం లేదు. అయితే ఆ దేశాల్లో ఉన్న జనాభా మొత్తం కూడా అమెరికాలో ఒక రాష్ట్రంలో ఉన్నవారికి సమానమని. 30 కోట్ల మందికి సోషలిజాన్ని అమలు చేయటం, దీర్ఘకాలం కొనసాగించటం సాధ్యం కాదని మాత్రమే చెప్పటం వారికి సంతృప్తిని కలిగించటం లేదు. ఆయా దేశాల జిడిపితో పోలిస్తే అమెరికా జిడిపి ఎక్కువగా ఉన్నపుడు ఎందుకు సాధ్యం కాదు? మొత్తం మీద చెప్పాలంటే సోషలిజం గురించి ఆసక్తి కనపరుస్తున్న యువతను దారి మళ్లించేందుకు అక్కడి కమ్యూనిస్టు వ్యతిరేకులు నానా పాట్లు పడుతున్నారు. వారి జీవితానుభవం నుంచే అలాంటి ఆసక్తి కలుగుతున్నదని సామాజిక మాధ్యమం, మీడియా తప్పుదారి పట్టిస్తున్నదని, వ్యక్తిగత స్వార్థం యువతలో పెరిగిందని, దేశం ఏమైనా ఫర్వాలేదన్నట్లుగా తయారవుతున్నారని పెడబొబ్బలు పెడుతున్నారు. దీనికి తమను తామే నిందించుకోవాలంటున్నారు. అందరికీ ఆరోగ్య రక్షణ కావాలన్న డిమాండ్‌కు యువత మద్దతు ఇవ్వటానికి మేథావుల సైద్ధాంతిక బోధన కారణం కాదని, పెరుగుతున్న ఖర్చు, బీమా సౌకర్యం లేకపోవటమే అంటున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే వాస్తవాలు, జీవిత అనుభవాల నుంచి పక్కదారి పట్టించాలంటే కుదరదు. అనేక దేశాల్లో ఇప్పుడు సోషలిజాన్ని యువత కోరుకోవటానికి పెట్టుబడిదారీ వ్యవస్థలలో వారి కలలు కల్లలు కావటమే కారణం. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంతో జనాల బుర్రలు నిండటం తప్ప కడుపు నిండదని తేలిపోయింది.